


PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక


ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 08 | గురువారం 09, ఏప్రిల్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari




## పటిష్టంగా
# రహదారుల నిర్మాణం

### - అధికారులకు చంద్రబాబు దిశా నిర్దేశం



అమరావతి,ఏప్రిల్ 8 : రాష్ట్రంలో ఉన్న 45 వేల కిలోమీటర్ల పైచిలుకు రహదారుల నిర్వహణ పటిష్ఠంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. వివిధ ప్రాంతాల్లో భౌగోళిక పరిస్థితులను అధ్యయనం చేసి దాని ఆధారంగా రహదారుల నిర్మాణం జరగాలని సూచించారు. రహదారులు, భవనాలు, రవాణాశాఖపై సచివాలయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులు, అధికారులతో సీఎం చర్చించారు. ప్రధానంగా రాష్ట్రంలో రహదారుల నిర్వహణ, పాత్ హోల్ ఫ్రీ రహదారులు, ఈవీ బస్సుల వినియోగంపై సమీక్షలో చర్చించారు. ఈ సమీక్షకు మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆర్టీసీ ఎండీ బాలసుబ్రహ్మణ్యం తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు. మెరుగైన రహదారుల ద్వారా ప్రజలకు మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావాలని పేర్కొన్నారు. అతి తక్కువ వ్యయానికే ప్రజా రవాణా జరిగేలా ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఇదిలావుంటే ఇటీవల తరచూ ప్రమాదాలకు గురవుతూ... ప్రజల ప్రాణాలను బలిగొంటున్న స్లీపర్ బస్సులను

2లో

## భవానీ పురంలో
# మమత నామినేషన్

- భారీ ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు
- నా జీవితం ఇక్కడే ప్రారంభం అయ్యిందని వెల్లడి





కోల్‌కతా, ఏప్రిల్ 8: పశ్చిమ బెంగాల్ లో అసెంబ్లీ ఎన్నికల హడావుడి నెలకొంది. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన సొంత నియోజకవర్గం భవానీపుర్ నుంచి నామినేషన్ దాఖలు చేశారు. తన జీవితంలో అంతా ఇక్కడినుంచే మొదలైందని ఈ సందర్భంగా ఆమె వ్యాఖ్యానించారు. నామినేషన్ వేయడానికి ముందు ఖాళీఘాట్‌లోని నివాసం నుంచి అలీపుర్ సర్వే భవనం వరకు ఆమె రోడ్‌షో నిర్వహించారు. ఈ క్రమంలో ఆమె మద్దతుదారులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఆమె ఇక్కడ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఆ తర్వాత ఆమె విలేకరు లతో మాట్లాడుతూ.. 'నేను పుట్టింది, పెరిగింది భవానీపుర్‌లోనే. నా జీవితంలో అంతా ఇక్కడినుంచే మొదలైంది' అని వ్యాఖ్యానించారు. మొత్తం 294 స్థానాల్లోనూ

2లో

## టిడిపి సమావేశాల
# నిర్వహణలో నిర్లక్ష్యం

- పార్టీ నేతల తీరుపై లోకేశ్ అసహనం
- పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు సన్మానం
- మంగళగిరి టిడిపి కార్యాలయంలో లోకేశ్



అమరావతి, ఏప్రిల్ 8 : కొందరు పార్టీ నేతల తీరుపై మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్ర అసమనం వ్యక్తం చేశారు. ఇలా అయితే ఎలా అంటూ ఆగ్రహం కూడా వ్యక్తపరచారు. కేడర్ సమావేశాలు, గ్రీవెన్స్ వరుసగా నాలుగు వారాలు నిర్వహించని పలువురు నాయకులను నారా లోకేశ్ మందలించారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరద రాజులు రెడ్డి వరుసగా నాలుగు వారాలు కేడర్ సమావేశాలు, గ్రీవెన్స్ నిర్వహిం చకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు.

2లో

## బిజెపి చెప్పుచేతల్లో
# ఎన్నికల సంఘం

### - ఢిల్లీ మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ విమర్శలు



న్యూఢిల్లీ, ఏప్రిల్8 : భారత ఎన్నికల సంఘం బిజెపి కింద పనిచేస్తోందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదని ఆమ్‌ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఇసిపై తీవ్ర విమర్శలు చేశారు. బుధవారం ఉదయం తృణమూల్ కాంగ్రెస్ బృందం భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌ని కలిసి.. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఎన్నికలు భయరహితంగా, హింసారహితంగా,

2లో

## పశ్చిమాసియాలో
# కాల్పుల విరమణ

### స్వాగతించిన భారత విదేశాంగ శాఖ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: ఇరాన్-అమెరికాల మధ్య రెండు వారాల కాల్పుల విరమణను భారత్ స్వాగతించింది. పశ్చిమాసియాలో శాశ్వత శాంతి కోసం ఉద్రిక్తతలను తగ్గిం చాలి, చర్చలు, దౌత్యం కోసం పిలుపునివ్వాలని సూచించింది. ఈ మేరకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. కాల్పుల విమరణను వేము స్వాగతిస్తున్నాము. ఇది పశ్చిమాసియాలో శాశ్వత శాంతికి

2లో

## మరోమారు భారీగా పెరిగిన
# బంగారం ధరలు

### - దాదాపు నాలుగు వేల వరకు పెరిగిన తులం ధర



హైదరాబాద్, ఏప్రిల్ 8 : యుద్దానికి తాత్కాలి కంగా బ్రేక పడడంతో పసిడి ప్రియులకు షాక్ ఇచ్చే విధంగా బంగారం ధరలు భారీగా పెరి గాయి. మంగళవారం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,49,840 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,37,350 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 1,12,380 దగ్గర ట్రేడ్ అయింది. గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం బుధవారం 24 క్యారెట్లపై 3,980 రూపాయలు.. 22 క్యారెట్లపై 3,650 రూపాయలు.. 18 క్యారెట్లపై 2,990 రూపాయలు పెరిగింది. హైదరాబాద్ మార్కెట్‌లో ఉదయం పది గంటల ప్రాంతంలో బంగారం ధరలు ఇలా ఉన్నాయి. 10గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,53,820 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,41,000 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,15,370 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. ఈ రోజు వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. కేజీ వెండిపై పది వేలు పెరిగి 2,65,000 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల వెండిపై వెయ్యి పెరిగి 26,500 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది.

# హోంగార్డుల సమస్యలు పరిష్కరించండి

### - తమిళనాడు జాలర్ల దుందుడుకు చర్యలను ఆపండి - సిఎం చంద్రబాబుకు బిజెపి అధ్యక్షుడు మాధవ్ లేఖ



అమరావతి, ఏప్రిల్ 8 : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం హోం గార్డులు.. విధి నిర్వహాణలో భాగంగా పోస్టింగ్ కారణంగా తమ సొంత ఊళ్లకు దూరంగా ఉంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ఆవేదన వ్యక్తం చేశారు. వారిలో చాలా మంది ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో సేవలందిస్తుండగా.. వారి కుటుంబాలు తెలంగాణలో నివసిస్తున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన సుమారు 200 మంది హోంగార్డులు ప్రస్తుతం ఏపీలో పని చేస్తున్నారని వివరించారు. అందువల్ల వారు తీవ్ర వ్యక్తిగత, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దీనితోపాటు నైతిక స్థైర్యాన్ని సైతం వారు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వారికి న్యాయం చేయాలని సిఎంను కోరారు. ఆంధ్రప్రదేశ్ సముద్ర తీర ప్రాంతంలోకి తమిళనాడుకు చెందిన జాలర్లు బోట్లు ద్వారా చొచ్చుకొచ్చి స్థానికులను తీవ్ర భయబ్రాంతులకు గురి చేస్తున్నారని పీవీఎన్ మాధవ్ తెలిపారు. ఈ రెండు సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ లేఖ ద్వారా తీసుకెళ్లారు. ఈ లేఖను ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ బుధవారం అమరావతిలో విడుదల చేశారు. పరస్పర ప్రాతిపదికన రాష్ట్రాల మధ్య బదిలీకి వీలు కల్పించడం ద్వారా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న హోం గార్డుల సమస్యలను పరిష్కరించడంలో సహాయపడు తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అదే విధంగా పొరుగున ఉన్న తమిళనాడులోని కడలూరు, కారేకల్‌కు చెందిన జాలర్లు ఆంధప్రదేశ్‌లోని నెల్లూరు, ఒంగోలు, బాపట్ల ప్రాంతాలకు

2లో

# సంపాదకీయం

## ప్రపంచాన్ని బలి చేసిన ట్రంప్ యుద్ధోన్మాదం !

అమెరికా-ఇజ్రాయిల్ చేసిన యుద్ధంతో సాధించిందేమిటి? ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను కుదేలు చేసిన ఈ ఇరు దేశాల నేతలు ఇప్పుడు చిద్విలాసంగానే ఉన్నారు. ఇరాన్‌ను సర్వనాశనం చేయాలని చూసి చేతులు కాల్చుకున్నారు. కానీ ప్రపంచ దేశాలు ఆయిల్, గ్యాస్ దొరక్క విలవిల్లాడాయి. ధరలు పెరిగాయి. విమానాలు రద్దయ్యాయి. ఎక్కడికి పోవాలన్నా విమాన ధరలు అందనంతగా పెరిగాయి. ఇంత విధ్వంసం చేసిన ట్రంప్ ..ఇప్పుడు తాత్కాలికంగా రెండు వారాలు యుద్ధాన్ని వాయిదా వేస్తున్నట్లుగా ప్రకటించారు. నిజానికి శాశ్వతంగా యుద్ధాన్ని ఆపేసి, ఇరాన్ సహా నష్టపోయిన దేశాల పునర్నిర్మాణంలో పాల్గొనాలి. ఇరాన్ అధినేత ఖమేనీని అంతమొందించి, ఇరాన్‌పై బాంబు దాడులు చేసి సాధించింది మాత్రం శూన్యం. ఓ రకంగా చెప్పాలంటే ఈ యుద్ధంలో ట్రంప్ ప్రథమ దోషి. తరవాతి స్థానం నెతన్యాహూది. వీరి యుద్ధ కాంక్షకు, నిరంకుశ వైఖరికి ప్రపంచ దేశాలు అల్లాడాయి. బాంబు దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మూసివేసింది. దాంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అల్లకల్లోలమైపోతోంది. చమురు ధరలు పెరిగాయి. చమురు అందకుండా పోయింది. నౌకలు ఎక్కడికక్కడే నిలిచి పోయాయి. డాలర్ల లెక్కలో ముడిచమురు ధరలు పెరిగిపోయాయి. దాని వెనువెంటనే ఇతర దేశాల కరెన్సీల, ముఖ్యంగా ఆసియా దేశాల కరెన్సీల విలువలు పడిపోవడం మొదలైంది. దీని ఫలితంగా సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో కన్నా ఎక్కువ మోతాదులో మూడవ ప్రపంచ దేశాలలో ద్రవ్యోల్బణం పెరిగిపోతోంది. ఇలా ద్రవ్యోల్బణం పెరిగిపోవడం వలన ప్రజల కొనుగోలు శక్తి హరించుకుపోతోంది. అందువలన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆర్థికమాంద్య ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. చమురుకు కొరత ఏర్పడినందువలన ఎరువుల ఉత్పత్తి తగ్గిపోయింది. దాంతో ఆ ఎరువుల కొరత ఏర్పడింది. దాని ఫలితంగా ఆహారధాన్యాల ఉత్పత్తి దెబ్బ తింటోంది. ముఖ్యంగా మూడవ ప్రపంచ దేశాలలో దుర్భర పరిస్థితుల మధ్య శ్రామిక ప్రజానీకం చిక్కుకుపోతున్నారు. ఇలా ట్రంప్ సాధించిన ఘనతలకు ఇవన్నీ నిదర్శనాలుగా చెప్పుకోవాలి. ఈ సంక్షోభానికి దారి తీసిన చట్టవిరుద్ధమైన, అనైతికమైన యుద్ధానికి ముగింపు తాత్కాలికం కారాదు. శాశ్వతంగా యుద్ధాన్ని ముగించేందుకు బేషరతుగా ట్రంప్ అడుగులు వేయాలి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చమురు చాలా చిన్న విషయమే అయినా, చమురు ధరల పెరుగుదల ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇంత స్థాయిలో ప్రభావం చూపడం చూస్తున్నాం. ఎందుకంటే చమురు చుట్టే అన్నీ పెనవేసుకుని ఉన్నాయి. సామ్రాజ్యవాద విస్తరణ, ఆక్రమణ యత్నాలకు ప్రధాన కారణం ముడిపదార్థాల మీద అదుపు సంపాదిం చడమేనని ఇప్పుడు వేరుగా చెప్పాల్సిన పనిలేదు. వెనెజువెలా తరవాత ఇరాన్‌పై దాడి సులభంగా అవుతుందనుకున్న ట్రంప్‌కు ఇదొక పెద్ద షాక్. ఇకముందు ప్రపంచ దేశాలపై దాడులు చేస్తే ఆయా దేశాలు ఎదురుదాడికి సిద్ధంగా ఉంటాయని ట్రంప్ బుద్ధి తెచ్చుకోవాలి. ప్రస్తుత పరిణామాలు ఈ విషయాన్నే బలపరుస్తున్నాయి. ప్రపంచ చమురు ఉత్పత్తుల్లో-ముడి చమురు మాత్రమే కాక దాని నుంచి వచ్చే వివిధ ఉత్పత్తులన్నీ కలుపుకుని-20 శాతం మాత్రమే హోర్ముజ్ జల సంధి ద్వారా రవాణా అవుతుంది. రవాణాకు ఆటంకం ఏర్పడింది. ఇంత చిన్న విషయానికే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇంత పెద్ద స్థాయిలో సంక్షోభం తలెత్తిందంటే చమురు వంటి ముడిసరుకు ఎటువంటి కీలక పాత్ర పోషిస్తోందో బోధపడుతోంది. అంత కీలకమైన పాత్ర పోషించగలగడానికి కారణం చమురు విశ్వవ్యాప్త వాణిజ్య వస్తువు కావడమే అని గుర్తించాలి. అది ఆర్థిక ఇబ్బందులను సృష్టించగలిగే అవకాశం ఎక్కువగా కలిగి ఉంది. దాని ధర పెరగడం వలన కలిగే ద్రవ్యోల్బణ ప్రభావం అంతే తీవ్రంగా ఉంటుంది. ముడి చమురు ధరలో 10 శాతం పెరుగుదల ఉంటే కలిగే ప్రభావం తక్కువగా ఉంటుంది. ముడిచమురు ధరలో వచ్చే మార్పు ఆర్థిక వ్యవస్థ మీద ఇంతటి తీవ్ర ప్రభావాన్ని కలిగించగలదని ఈ నెల రోజుల్లో మనకు అనుభవంలోకి వచ్చింది. డాలర్ విలువ ముడిచమురు విలువతో ముడిపడిపోయి వుంది. అందుకే డాలర్ ఆధిపత్యం కొనసాగేందుకు అమెరికా డాలర్లను ముద్రించి విడుదల చేస్తోంది. ఆ డాలర్లను స్వీకరించడానికి, వాటి విలువను అంగీకరించడానికి ప్రపంచం కూడా సుముఖంగానే ఉంది. అందుచేత ఇప్పుడు ప్రపంచం అంతా డాలర్లు ఎక్కడబడితే అక్కడ ఉన్నాయి. ఈ పరిస్థితిలో డాలర్ ప్రమాణం ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి దాపురిస్తే మొత్తం పెట్టుబడిదారీ ప్రపంచ స్థిరత్వమే ప్రమాదంలో పడుతుంది. అందుచేత చమురు-డాలర్ ప్రమాణాన్ని నిలబెట్టుకోవడం మరింత కీలకంగా మారింది. అలా నిలబెట్టుకోడానికే చమురును ఉత్పత్తి చేసే దేశాల మీద రాజకీయ ఆధిపత్యాన్ని చెలాయించడానికి అమెరికా పూనుకుంటోంది. అందుకే దాడులుకు తెగిస్తోంది. ముడి చమురుపై పెత్తనం కోసం చేస్తున్న యుద్ధంగా దీనిని యూడాలి. ఇరాన్‌లో ప్రభుత్వాన్ని గద్దె దించేసి తన తొత్తు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలనన్న ధీమాతో అమెరికా ఇరాన్ మీద దాడికి దిగింది. అయతుల్లా ఆలీ ఖమేనీతో సహా ఇరాన్ ఉన్నతాధికారులను అంతం చేసి,ఇరాన్‌ను తన చెప్పుచేతల్లోకి తెచ్చుకోవాలని, అందుకు ఇజ్రాయిల్‌ను వాడుకోవాలని అమెరికా చూసింది. తన డాలర్ సర్వాధిపత్యాన్ని మరింత బలపరుచుకోవాలన్న ఉద్దేశంతో అమెరికా చేసిన ఈ ప్రయత్నం బెడిసి కొట్టిందనే చెప్పాలి. అయితే ప్రపంచం మాత్రం మూల్యం చెల్లించుకుంది. ఇప్పటికైనా ట్రంప్ కళ్లు తెరవాలి. యుద్ధోన్మాదం నుంచి బయటపడాలి.

## హోంగార్డుల సమస్యలు పరిష్కరించండి

వచ్చి స్థానిక మత్స్యకారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ లేఖలో సీఎం చంద్రబాబుకు మాధవ్ వివరించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ఇప్పటికే పలు సంఘటనలు అక్కడ జరిగాయని తెలిపారు. తమిళనాడుకు చెందిన మత్స్యకారులు స్పీడు బోట్లతో ఆంధ్ర తీర ప్రాంతంలో మత్స్య సంపదను దోచుకుంటున్నారని విమర్శించారు. ఏడాది మార్చిలో నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె ప్రాంతంలో అక్రమంగా సంచరిస్తూ దౌర్జన్యానికి పాల్పడుతున్న తమిళనాడు జాలర్ల బోట్లను అక్కడ స్థానికులు నిర్భందించారని పీవీఎన్ మాధవ్ గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతోపాటు స్థానిక అధికారుల తోడ్పాడుతో ఆ బోట్లను రాత్రికి రాత్రే విడుదల చేశారని చెప్పారు. తమిళనాడుకు చెందిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. అక్రమంగా ఆంధ్ర తీర ప్రాంతంలో సంచరిస్తూ స్థానికులను భయ భ్రాంతులకు గురి చేస్తున్న తమిళనాడు జాలర్లలపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు పీవీఎన్ మాధవ్ లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

## బిజెపి చెప్పుచేతల్లో ఎన్నికల సంఘం

బెదిరింపులు, ప్రలోభాలు, దాడులు లేకుండా జరపాలని కోరింది. అయితే ఇసికి, టిఎంసి బృందానికి మధ్య ఏడు నిమిషాల పాటు సమావేశం జరిగింది. ఈ చర్చల్లో తాము చెప్పినవి వినకుండా ఇసి చీఫ్ జ్ఞానేశ్ కుమార్ ఇక్కడి నుంచి వెళ్లిపోండి అని అవమానించినట్లుగా టిఎంసి బృందం వెల్లడించింది. టిఎంసి బృందానికి జరిగిన అవమానంపై ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ స్పందించారు. ఎన్నికల సంఘం బిజెపికి అనుకూలం. బిజెపి చెప్పినట్టే పనిచేస్తుంది. బిజెపి నుంచి నేరుగా అందే ఆదేశాలను ఇసి తీసుకుంటుంటోందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ విషయం ఇప్పుడు బహిరంగమైంది. ఇది అత్యంత దురదృష్టకరం అని కేజ్రీవాల్ ఎక్స్ పోస్టులో ఇసిని విమర్శించారు.

## పశ్చిమాసియాలో కాల్పుల విరమణ

దారితీస్తుందని ఆశిస్తున్నాము. మేము గతంలో, నిరంతరం స్పష్టం చేసినట్లుగా.. కొనసాగుతున్న సంఘర్షణలకు త్వరగా ముగింపు పలకడానికి ఉద్రిక్తతలను తగ్గించడం, చర్చలు, దౌత్యం చాలా అవసరం అని ఆ ప్రకటనలో పేర్కొంది. ఈ సంఘర్షణలతో ఇప్పటికే ప్రజలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ప్రపంచ ఇంధర సరఫరా, వాణిజ్య నెట్‌వర్క్‌లకు అంతరాయం కలిగించింది. హోర్ముజ్ జలసంధి నుండి నిరాటంకమైన నౌకాయాన స్వేచ్ఛ, ప్రపంచ వాణిజ్య ప్రవాహం కొనసాగుతుందని మేము ఆశిస్తున్నామని తెలిపింది.

## టిడిపి సమావేశాల నిర్వహణలో నిర్లక్ష్యం

ఆయా కార్య క్రమాలు నిర్వహించకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకోవాలని పార్టీ కార్యాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. నారా లోకేశ్ బుధవారం టీడీపీ నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆ పార్టీ నేతలపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు వారాల నుంచి కేడర్ సమావేశాలు నిర్వహించని పులివెందుల ఇన్‌చార్జ్ బీటెక్ రవి, కమలాపురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి, నాలుగు వారాల నుంచి గ్రీవెన్స్ నిర్వహించని ధర్మవరం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ పట్ల నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు కచ్చితంగా నిర్వహించాలని లోకేశ్ హుకుం జారీ చేశారు. ఇకముందు ఇలానే వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని లోకేశ్ స్పష్టం చేశారు. కష్టపడిన వారిని గుర్తించాలనేది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. నేతల పనితీరే ఇక్కడి వరకు రావడానికి కారణమని చెప్పారు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను సక్రమంగా నిర్వహిస్తే పార్టీ వందేళ్లు ఉంటుందని తెలిపారు. 'మై టీడీపీ యాప్' టాప్ 10 ఫెర్ఫార్మర్స్‌తో మంత్రి లోకేశ్ ఆత్మీయ భేటీ అయ్యారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశర చేశారు. యాప్ సమర్థ వినియోగం పట్ల ఉత్తమ కార్యకర్తలను లోకేశ్ ఘనంగా సత్కరించారు. తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించడమే తమ సిద్ధాంతమని లోకేశ్ అన్నారు. పార్టీకి అండగా నిలిచిన వారిని ఎప్పటికీ విస్మరించేది లేదన్నారు. 'మై టీడీపీ యాప్' టాప్-10 ఫెర్మార్మర్లతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 'మై టీడీపీ యాప్' సమర్థ వినియోగం, పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనడంపై మంత్రి లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. మీ పని తీరే ఇక్కడి వరకు రావడానికి కారణమంటూ కొనియాడారు. ఉత్తమ కార్యకర్తలను ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరించి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ కోసం మరింతగా కష్టపడాలని, టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని మంత్రి లోకేశ్ భరోసా కల్పించారు.


## భవానీపూర్ లో మమత నామినేషన్

టీఎంసీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె ప్రజలను కోరారు. ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (సర్)లో భాగంగా.. పలువురి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడంపై మమత ఆందోళన వ్యక్తంచేశారు. 'ఓటర్ల జాబితా నుంచి అనేకమంది పేర్లను తొలగించడం నాకు చాలా బాధ కలిగిస్తోంది. ఓటరు తుది జాబితా ఇంకా ఎందుకు విడుదల చేయలేదో నాకు అర్థంకావడం లేదు. దీనికి వ్యతిరేకంగా మేం మళ్లీ కోర్టును ఆశ్రయిస్తాం' అని అన్నారు. భవానీపూర్ నుంచి మమత మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. దీదీకి కంచుకోటగా ఉన్న ఈ నియోజకవర్గం నుంచి భాజపా తన అభ్యర్థిగా సువేందు అధికారిని బరిలోకి దింపింది. ఇక, బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23, 29న రెండు విడతలుగా జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు ఉండనుంది.

## పటిష్టంగా రహదారుల నిర్మాణం

అవసరమైతే భవిష్యత్తులో రద్దుచేస్తామని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే దీనిపై కేంద్రాన్ని సంప్రదించామని పేర్కొన్నారు. 'ప్రయాణించే రెండు ప్రాంతాల మధ్య దూరాన్ని లెక్కించి బస్సు గమ్యస్థానం చేరాల్సిన సమయాన్ని నిర్దేశిస్తార. అంతకంటే ముందే వెళ్తే బస్సును సిటీలోకి అనుమతించబోం. 300 కి.మీ., అంతకంటే ఎక్కువ దూరం ప్రయాణించే ప్రైవేటు బస్సుల్లో ఇద్దరు డ్రైవర్లు ఉండాల్సిందే. రాత్రిపూట డ్రైవర్ నిద్రపోయేందుకు ఒక సీటు కేటాయించాలి. ఈ విషయాలను ప్రైవేటు బస్సు యాజమాన్యాలకు స్పష్టం చేశాం' అని మంత్రి వెల్లడించారు. బస్సు ప్రమాదాల నియంత్రణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం మంగళవారం సచివాలయంలో సమీక్షించింది. రహదారుల వెంబడి స్పీడ్ గన్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం ఇప్పటికే రూ.40 కోట్లు మంజూరుచేసింది. డ్రైవర్‌ను, ఎదురుగా వచ్చే వాహన కదలికల్ని అంచనా వేసేలా ప్రతి బస్సులో రెండు కెమెరాలు ఏర్పాటుచేయాలని ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలను ఆదేశించాం' అని వివరించారు. 'కర్నూలు, మారేడుమిల్లి, మార్కాపురం బస్సు ప్రమాదాలకు మానవ తప్పిదమే కారణమని తేలింది.





## సమస్యల పరిష్కారానికి సచివాలయ సిబ్బంది చొరవ చూపాలి

### - అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశం
### - కోటకాడపల్లె సచివాలయం ఆకస్మిక తనిఖీ

మదనపల్లె (ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లా,పెద్దమండ్యం మండలం,కోటకాడపల్లె గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.సచివాలయంలో ఏయే శాఖల కార్యదర్శిలు ఉన్నారు.సిబ్బంది హాజరు,ప్రజలకు అందుతున్న సేవలు,రికార్డుల నిర్వహణ,వినతులు-ఫిర్యాదుల పరిష్కార విధానాన్ని కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రతిరోజూ సమయానికి విధులకు హాజరై ప్రభుత్వం అమలు చేస్తున్న ఫేషియల్ అటెండెన్స్ విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.ఈ విధానం ఖచ్చితంగా అమలు చేస్తే సేవలలో పారదర్శకత,బాధ్యత మరింత పెరుగుతాయన్నారు.అలాగే ప్రజల నుంచి వచ్చిన వినతులు,ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా నిర్ణీత గడువులో పరిష్కరించి,సచివాలయ సేవలు సులభంగా,వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామస్థుల సమస్యలపై ప్రతి సిబ్బంది బాధ్యతతో స్పందించాలని తెలిపారు.భూ రికార్డులు,ల్యాండ్ రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్,వాటిని సక్రమంగా నవీకరించాలని అధికారులకు సూచించారు.భూ వివరాలు స్పష్టంగా ఉంటే వివాదాలు తగ్గి ప్రజలకు సేవలు సులభంగా అందుతాయని పేర్కొన్నారు.సచివాలయంలోని అన్ని శాఖల వివరాలను డిజిటల్ విధానంలో నవీకరించడంతోపాటు పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలని చెప్పారు.అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామ ప్రజలకు అవగాహన పెంచి అర్హులందరికీ లబ్ధి చేకూరేలా కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తపస్విణి,ఎంపీడీవో శ్రీధర్ రావు,ఎస్.ఐ శ్రావణి రెడ్డి,గ్రామస్తులు సగినాల కేశవ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గుడివాడ న్యాయవాదులు విధుల బహిష్కరణ




(ప్రజా సీమ) ఏప్రిల్ 8 (గుడివాడ): అన్నమయ్య జిల్లా కె.వి పల్లి మండలం వడ్డిపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది ఎల్లయ్య హత్య ఘటనపై గుడివాడన్యాయ వాదులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ తమ విధులను బహిష్కరించారు. లభించిన సమాచారం మేరకు,దారి దోపిడీ ముఠాను పట్టుకోవడంలో పోలీసులకు సహకరించినందుకు కక్షగట్టిన నేరస్థులు ఎల్లయ్య కుటుంబంపై దాడి చేసి, ఆయనను హత్య చేసినట్లు తెలిసింది. ఈ దారుణ ఘటన న్యాయవాదులలో ఆందోళన కలిగించగా ఈ సందర్భంగా గుడివాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి హరినాథ్, ప్రధాన కార్యదర్శి సార్తిపల్లి శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ, ఇతర రాష్ట్రాలైన రాజస్థాన్ (2023), కర్ణాటక (2024), తెలంగాణ (2026)లో న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా అలాంటి రక్షణ చట్టాన్ని వెంటనే తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు గౌరీ రాంబాబు, వై. రవీంద్రనాథ్, పఠాన్ బాజీ షరీఫ్ ఖాన్, ఎస్.ఎం. రఫీ, చోరగుడి కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక


# నేరస్థుల గుండెల్లో వణుకు...సామాన్యుడికి భరోసా

## - జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సరికొత్త వ్యూహం
## - అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా పోలీస్ డ్రోన్ నిఘా




మదనపల్లె (ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లాలో అసాంఘిక శక్తుల ఆటకట్టించేందుకు పోలీసు యంత్రాంగం సరికొత్త అస్త్రం సంధించింది. నేరగాడు ఏ పొదలో దాక్కున్నా,ఏ గల్లీలో నక్కినా కనిపెట్టేలా జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాలతో డ్రోన్ ఆపరేషన్ మొదలైంది. ఇకపై నేరం చేసి తప్పించుకోవడం అసాధ్యమన్నట్లుగా,ఆకాశం నుంచి డేగ కన్నుతో జిల్లా పోలీసులు పహారా కాస్తున్నారు. సాధారణంగా రద్దీగా ఉండే జాతరలు,తిరునాళ్లలో దొంగతనాలు,ఆకతాయిల అల్లర్లు ఎక్కువగా జరుగుతుంటాయి. జిల్లాలో జరుగుతున్న ఉత్సవాల్లో జనసమూహాన్ని పర్యవేక్షించేందుకు డ్రోన్లను ఉపయోగిస్తున్నారు. అటు పాఠశాలల వద్ద విద్యార్థుల భద్రతను పర్యవేక్షించడం,ఇటు నిర్మానుష్య ప్రాంతాల్లో అక్రమ కార్యకలాపాలు జరగకుండా చూడటంలో ఈ డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. కెమెరా కంటికి చిక్కకుండా ఎవరూ తప్పించుకోలేరని పోలీసులు హెచ్చరిస్తున్నారు. అదేవిధంగా జిల్లాలోని ప్రతి అంగుళాన్ని గాలిలో తేలియాడే కెమెరాలతో జల్లెడ పడుతున్నారు. శివారు ప్రాంతాల్లోని పొదలు,వాగుల వెంబడి డ్రోన్ కెమెరాల నిఘా కొనసాగుతుంది. ఎస్పీ పర్యవేక్షణలో శిక్షణ పొందిన డ్రోన్ ఆపరేటర్లు నిరంతరం దృశ్యాలను విశ్లేషిస్తూ,క్షేత్రస్థాయిలోని అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నారు. ప్రజల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యత. సాంకేతికతను జోడించడం వల్ల నేరాల నియంత్రణ సులభతరం అవుతుంది. అనుమానాస్పద వ్యక్తులు కనబడితే స్థానిక పోలీస్ స్టేషనుకు లేదా 100/112కు సమాచారం ఇవ్వాలని,ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. పోలీసుల ఈ హైటెక్ గస్తీతో నేరస్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతుండగా,సామాన్య ప్రజలు మాత్రం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆకాశం నుంచి పహారా కాస్తున్న పోలీసుల తీరుపై జిల్లావ్యాప్తంగా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

# మిట్స్ యూనివర్శిటీలో ఆకట్టుకున్న డిఫెస్టా - 2కే26

## - హాజరైన మైక్రోసాఫ్ట్ డేటా అనలిటిక్స్ మేనేజర్ సాగ్నిక్ బెనర్జీ




కురబలకోట (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగము వారు బుధవారం జాతీయ స్థాయిలో టెక్నికల్ సింపోసియం డిఫెస్టా - 2కే26 కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాగ్నిక్ బెనర్జీ,డేటా అనలిటిక్స్ మేనేజర్,మైక్రోసాఫ్ట్ కంపెనీ,బెంగళూరు పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డేటా సైన్స్ మరియు కృత్రిమ మేధస్సు (ఏఐ) ప్రస్తుత టెక్నాలజీ రంగంలో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయన్నారు. విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పైథాన్ ప్రోగ్రామింగ్,డేటా హ్యాండ్లింగ్,డేటా క్లీనింగ్,మిషన్ లెర్నింగ్,ఎస్ క్యూ ఎల్ వంటి టెక్నాలజీలపై పట్టు సాధించడం అవసరమని అన్నారు. సూపర్వైజ్డ్,అన్‌సూపర్వైజ్డ్ లెర్నింగ్,రియల్ టైమ్ ప్రాజెక్టుల ప్రాముఖ్యత,కో-పైలట్ వంటి ఆధునిక ఏఐ సాధనాలను ఎలా ఉపయోగించాలో విద్యార్థులకు వివరించారు. ఆధునిక సాంకేతిక రంగంలో అత్యంత పరివర్తన కలిగించే రంగాలలో డేటా సైన్స్ ఒకటిగా అవతరించి డిజిటల్ పరివర్తన యుగంలో పరిశ్రమలలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రపంచం ప్రతి సెకనుకు భారీ మొత్తంలో డేటాను ఉత్పత్తి చేస్తూనే ఉన్నందున,సంస్థలు కార్యాచరణ అంతర్దృష్టులను సేకరించడానికి,కార్యకలాపాలను ఆప్టిమైజ్ చేయడానికి మరియు వ్యూహాత్మక నిర్ణయాలను నడిపించడానికి డేటా సైన్స్‌పై ఎక్కువగా ఆధారపడుతున్నాయన్నారు. ప్రస్తుత ధోరణిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మరియు మెషిన్ లెర్నింగ్ (ఎం.ఎల్) డేటా సైన్స్‌లో అంతర్భాగాలుగా మారాయని,ఇవి ప్రిడిక్టివ్ అనలిటిక్స్,ఆటోమేషన్ మరియు తెలివైన నిర్ణయం తీసుకోవడానికి వీలు కల్పిస్తాయన్నారు. ఆరోగ్య సంరక్షణ మరియు ఫైనాన్స్ నుండి ఇ-కామర్స్ మరియు వ్యవసాయం వరకు డేటా ఆధారిత పరిష్కారాల ఉపయోగం సమస్యలను సంప్రదించే మరియు పరిష్కరించే విధానంలో విప్లవాత్మక మార్పులు చేస్తోందన్నారు. ప్రపంచ దేశాలతో పోల్చితే భారతదేశం డేటా వినియోగంలో ముందంజలో ఉందని,ఈ రంగంలో అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని,విద్యార్థులు వాటిని అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ డి ప్రదీప్ కుమార్,డీన్- స్కూలోఫ్ కంప్యూటింగ్ చంద్ర ప్రకాష్ గుప్తా,విభాగాధిపతి డాక్టర్ ఎస్.కుసుమ,ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎమ్.కిరణ్ కుమార్,డాక్టర్ కే.పుగజరాసి,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలకు వేమూరి రాధాకృష్ణ బేషరతుగా క్షమాపణలు చెప్పాలి


## - మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ డిమాండ్




మదనపల్లె (ప్రజా సీమ) : మహిళలపై ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ చేసిన అవమానకర వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉన్నాయని,బేషరతుగా క్షమాపణలు చెప్పాలని మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ డిమాండ్ చేశారు. ఏబీఎన్ ఎండీ వేమూరి రాధాకృష్ణ వ్యాఖ్యలను నిరసిస్తూ కడప ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేయడానికి కడపకు వెళ్ళిన వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్,వైయస్సార్ సిపి నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఎలాంటి అనుమతులు లేవని,30 యాక్ట్ అమలులో వుందని తక్షణం ఖాళీ చేయాలని ఆదేశించారు. బ్యారికేడ్లు అడ్డుపెట్టి ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్దకు వెళ్ళకుండా అడ్డుకున్నారు. కొంత సేపు వైయస్సార్సిపి నాయకులు,పోలీసులకు మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ అసందర్భ వ్యాఖ్యలు చేసి వైయస్సార్సిపి అగ్ర నాయకులు,మహిళలను కించె పరిచే వ్యాఖ్యలు చేసిన ఆంధ్రజ్యోతి ఎండి రాధాకృష్ణ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలను అవమానించే విశ్లేషణ సభ్య సమాజం సమర్థించదని,దీనిపై పోలీసులు సమోటోగా రాధాకృష్ణపై తక్షణమే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం వైయస్సార్ సిపి శాంతియుత నిరసనలను ఎందుకు లక్ష్యంగా చేసుకున్నారని ప్రశ్నించారు. శాంతియుతంగా నిరసన చేసే వారిపై హౌస్ అరెస్ట్,నిరసనకారులపై పోలీసులు స్వయంగా చర్యలు తీసుకోవడం,పోలీసులు అక్రమ కేసులు నమోదు చేయడం సమంజసం కాదని హితవు పలికారు. రాధాకృష్ణ నీచ రాజకీయాలకు సహకరిస్తున్నారని,ఇలాంటి వ్యాఖ్యలు మహిళల పట్ల పూర్తి అగౌరవాన్ని స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపించారు. ఆంధ్రజ్యోతి ఎండి రాధాకృష్ణ తన వైఖరిని మార్చుకుని క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వివిఎస్.రెడ్డి,సీనియర్ నాయకులు ఎల్.రఘునాథ రెడ్డి,డిజిటల్ కో-ఆర్డినేటర్ యాసిన్,జబి,శంకర్ నాయక్,షేక్ అబ్దుల్లా,సోహైల్ పాల్గొన్నారు.

# ఆల్మాస్ పేట సర్కిల్ పేరును మార్చడం ఓటు బ్యాంకు రాజకీయమే

## - కమిషనర్ కి వినతిపత్రం అందజేసిన బొమ్మన విజయ్



కడప,(ప్రజా సీమ) : కడప నగరంలోని ఆల్మాస్ పేట సర్కిల్ పేరును టిప్పు సుల్తాన్ సర్కిల్‌గా మార్చే ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ, ఈరోజు బిజెపి యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి బొమ్మన విజయ్ ఆధ్వర్యంలో మునిసిపల్ కమిషనర్‌ని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బొమ్మన విజయ్ మాట్లాడుతూ ఆల్మాస్ పేట పేరును మార్చాల్సిన అవసరం మునిసిపల్ కార్పొరేషన్‌కు ఏముందని ప్రశ్నించారు. కేవలం ఒక వర్గం ఓట్ల కోసం, వివాదాస్పద వ్యక్తుల పేర్లను కూడళ్లకు పెట్టడం ద్వారా నగరంలో అశాంతి కలిగించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అభివృద్ధిని గాలికొదిలేసి ఇలాంటి అనవసరపు నిర్ణయాలు తీసుకోవడం తగదని, ఈ ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోకపోతే బిజెపి ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# ఏబిఎన్ కార్యాలయంపై దాడి అప్రజాస్వామికం

## - కాంగ్రెస్ నేత తులసిరెడ్డి



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:ఏబిఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైకాపా నాయకులు, శ్రేణుల భౌతిక దాడులు అప్రజాస్వామికం అని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో తమ నిరసనను తెలియజేయాలని, ఇలా భౌతిక దాడులకు, బూతులు మాట్లాడడం సమంజసం కాదన్నారు. వైకాపా శ్రేణుల చర్యను తులసిరెడ్డి తీవ్రంగా ఖండించారు.

# ప్రతి ఇంటికి మంచి నీరు,,,ప్రతి ఎకరాకు సాగు నీరు

## - నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు - సమస్య ఉన్నచోట నూతన బోర్లు - నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు






వీరబల్లె(ప్రజా సీమ) : రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. బుధవారం నాడు వీరబల్లె మండలం నందు పర్యటిస్తూ గ్రంధె వాండ్ల పల్లె,పిచ్చిగుంట పల్లె గ్రామాల్లో నూతన బోర్ల కొరకు అధికారులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి చమర్తి జగన్ మోహన్ రాజు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి సమస్యకు సంబంధించి పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో నూతన బోర్లు వేయిస్తున్నట్లు చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అభివృద్ధికి నిరంతరం కట్టుబడి ఉన్నామని,ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని చమర్తి హామీ ఇచ్చారు. అంతేకాకుండా ప్రజా సమస్యల పైన తనను సంప్రదించవచ్చునని,ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చమర్తి జగన్ మోహన్ రాజు సూచించారు. ఈ కార్యక్రమం లో ఆయన వెంట మండల స్థాయి అధికారులు మరియు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



## "పురుడు" కార్యక్రమంలో పాల్గొన్న బత్యాల





రాజంపేట,(ప్రజా సీమ) : రాజంపేట మండలం హస్తవరం చెర్లోపల్లి గ్రామంలో బుధవారం తేదీ బుధవారం నాడు టిడిపి నేత బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బారతాల శ్రీధర్ బాబు యాదవ్, సుప్రియ కుమారుడి పురుడు కార్యక్రమంలో పాల్గొని అ చిన్నారిని వారి కుటుంబసభ్యులను శాలువాతో సత్కరించి మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు ఆశీర్వదించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 19న భాకరాపేట లో నడివీధి గంగమ్మ తల్లి జాతర




సిద్ధవటం ( ప్రజా సీమ) :సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో ఆదివారము అనగా 19-04-2026 తేదీన అంగరంగ వైభవంగా భాకరాపేట నడివీధి గంగమ్మ తల్లి జాతర జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు. ప్రతి ఒక్కరు జాతరలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరిన కోరికలు తీర్చే తల్లి భాకరాపేట నడివీధి గంగమ్మ తల్లిని వారు తెలిపారు.

## సమాజాభివృద్ధిలో విద్యార్థులు వ్యవస్థాపకులుగా మారాలి

### - సమగ్ర శిక్ష ఏపీసి డాక్టర్ అనురాధ సూచనలు




మదనపల్లె (ప్రజా సీమ) : విద్యార్థులు వ్యవస్థాపకులుగా మారితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని సమగ్ర శిక్ష ఏపీసి డాక్టర్ సున్నా అనురాధ పేర్కొన్నారు. జిల్లా కేంద్రమైన మదనపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన ఎంటర్ప్రెన్యూరియల్ మైండ్ సెట్ డెవలప్మెంట్ ప్రోగ్రాం జిల్లా స్థాయి ప్రాజెక్ట్ ప్రదర్శన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే వ్యవస్థాపక మనస్తత్వ ఆలోచనలను పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ మరియు ఉద్యం స్వచంద సంస్థ సంయుక్తంగా అన్నమయ్య జిల్లాలోని పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు వ్యవస్థాపక మనస్తత్వము అభివృద్ధి పరచే కార్యక్రమాన్ని అమలుపరిచామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో నైపుణ్యాలు,విమర్శనాత్మక ఆలోచనలు,సృజనాత్మకత వంటి నైపుణ్యాలు పెంపొందించామన్నారు. తద్వారా విద్యార్థులు వ్యవస్థాపక మనస్తత్వం పెంపొందించుకుంటారన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న పాఠశాలల నుండి విద్యార్థులు రూపొందించిన ఉత్పత్తులను ఈ ప్రదర్శనలో ప్రదర్శించడం జరిగిందన్నారు. అత్యుత్తమ ఉత్పత్తులను తయారు చేసిన విద్యార్థులను ఎంపిక చేసి మెమెంటో,సర్టిఫికెట్లు బహుకరించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రెడ్డి,జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి,ఈఎండిపి జిల్లా కో-ఆర్డినేటర్ కరిముల్లా, జూరీ సభ్యులు వేణుగోపాల్ రెడ్డి,వరప్రసాద్,భాస్కర్ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అద్దె ఇళ్లలోని నేతన్నలకు ఉచిత విద్యుత్ వర్తింపజేయాలి

### - విద్యుత్ అధికారులకు ఓర్సు వీరభాస్కర్ వినతి



మదనపల్లె (ప్రజా సీమ) : అద్దె ఇళ్లల్లో మగ్గాలు నేసుకుంటూ జీవనం సాగిస్తున్న చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత విద్యుత్ పథకాన్ని వర్తింపజేయాలని అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో ఏఈ,డీఈ,ఏఏఓలకి బుధవారం ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం చేనేత రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు వీర భాస్కర్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి మన చేనేత కార్మికులు నేతన్నలు మగ్గాలపైనే పూర్తిగా ఆధారపడి ఉన్నారన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేసి ఎవరైతే తమ చేనేత వృత్తిపైనే ఆధారపడి ఉన్నారో,కొంత మంది బాడుగ ఇళ్లలో ఉన్నారో వారిని గుర్తించి గుంత మగ్గాలకు విద్యుత్ 200 యునిట్లు,కరెంట్ (పవర్ లూమ్స్) వీవర్స్ 500 యునిట్లు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయాలని కోరారు. ఎటువంటి ష్యూరిటీ లేకుండా ఈ పథకాన్ని కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఈ పథకం ద్వారా చేనేత కార్మికులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. దీనిపై విచారణ జరిపి అర్హులైన చేనేత కార్మికులందరికీ ఉచిత విద్యుత్ పథకాన్ని గుర్తింపు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం చేనేత అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాదినేని రమేష్ నాయుడు,కార్యదర్శి దిగుడు భాస్కర్,జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ బాబ్ జాన్,చేనేత కార్మికులు శంకర్,రమేష్ బాబు,శంకరమ్మ,రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## చిన్నమండెం మండలంలో రోడ్డు భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

### కూడళ్లలో అవసరమైన ప్రతి చోట లైటింగ్ ఏర్పాటు చేయాలి
### హైవే కనెక్టివిటీ రోడ్ల కిరువైపులా చెట్లపొదలు తొలగించాలి
### జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్




చిన్నమండెం,(ప్రజా సీమ) :చిన్నమండెం మండలంలో రోడ్డు భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం చిన్నమండెం మండలంలో రోడ్డు భద్రత అంశంపై అధికారులతో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి రోడ్డు భద్రత అంశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఏ ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్లు ఉన్నాయి, లైటింగ్, సూచిక బోర్డులు, కూడలల్లో లైటింగ్ సౌకర్యం ఉందా లేదా, హైవేకు కనెక్టివిటీ రహదారిలలో మరియు మలుపులలో రోడ్డు కిరువైపులా చెట్ల పొదలు పెరిగిన అంశాలు తదితరాలను కలెక్టర్ విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా దాదాపు 40 ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్లు ఉన్నాయని అధికారులు కలెక్టర్కు వివరించారు. ముఖ్యమైన కూడళ్లలో, మలుపుల వద్ద, స్పీడ్ బ్రేకర్లు ఉన్న ప్రాంతంలో సూచిక బోర్డులు, తప్పనిసరిగా లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. హైవే కనెక్టివిటీ గ్రామీణ రోడ్ల కిరువైపులా చెట్లపొదలు తొలగించాలన్నారు. ఇందుకు సంబంధించి రవాణా, పంచాయతీ, విద్యుత్తు, పోలీసు, ఇతర సంబంధిత శాఖలన్నీ సమన్వయంగా రోడ్డు భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టు జలధర జల హారతి గ్రామ సభ నిర్వహణ





కలకడ(ప్రజా సీమ) :జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు "ప్రాజెక్టు జలధర -- జల హారతి'' కార్యక్రమంలో భాగంగా ఈరోజు కలకడ మండలంలోని గుడిబండ గ్రామపంచాయతీలో గ్రామ సభను నిర్వహించారు. ఈ గ్రామ సభలో గ్రామ ప్రజలకు నీటి సంరక్షణ యొక్క ప్రాముఖ్యత, నీటి వనరుల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు, అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కార్యక్రమాల గురించి అధికారులు విపులంగా వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నాగిరెడ్డి కుంట చెరువును అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు. చెరువు పరిస్థితిని అంచనా వేసి, చెరువు కట్టను బలోపేతం చేయడం అత్యవసరమని గుర్తించారు. అదేవిధంగా చెరువులో పేరుకుపోయిన పూడికను తొలగించడం, చెరువులో పెరిగిన ముళ్లకంపలను శుభ్రపరచడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలని నిర్ణయించారు. ఈ చర్యలు చేపడితే భవిష్యత్తులో రైతులకు సాగునీరు సమృద్ధిగా అందుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ యూజర్ అసోసియేషన్/నీటి సంఘాల సభ్యులు పాల్గొని తమ సూచనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో , ఏపీఓ, పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దయిన ఆనంద్ రెడ్డి గ్రామ ప్రజలు కూడా పెద్ద ఎత్తున పాల్గొని నీటి సంరక్షణపై అవగాహన పెంచుకోవడం విశేషం. ఈ సందర్భంగా అధికారులు గ్రామ ప్రజలకు నీటిని వృథా చేయకుండా వినియోగించుకోవాలని, చెరువులు, కుంటలు వంటి జలవనరులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు.




## ఘనంగా పాలక సభ్యుల సన్మాన కార్యక్రమం

### - సర్పంచ్, ఇంఛార్జీ సర్పంచ్ లకు శాలువతో సత్కారం

వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: స్థానిక పంచాయతీ పాలక వర్గం సభ్యుల కాలపరిమితి ముగియడంతో సర్పంచ్, ఇంఛార్జీ సర్పంచ్, వార్డు సభ్యులను అధికార వర్గం ఘనంగా సన్మానించారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకట లక్షమ్మ, ఇంఛార్జీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, ఇతరత్రా వార్డు సభ్యులను ఎంపిడిఓ కుళాయమ్మ, పంచాయతీ అభివృద్ధి అధికారి నాగభూషణంరెడ్డి లు శాలువ కప్పి పూలమాలతో సత్కరించారు. గత ఐదేళ్ల పాటు పాలక వర్గం పంచాయతీ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేశారని, దీనికి తోడ్పాటు అందించినందుకు అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పురుడు కార్యక్రమానికి హాజరైన చమర్తి



రాజంపేట,(ప్రజా సీమ) :రాజంపేట నియోజకవర్గం, రాజంపేట మండలం,హస్తవరం చెర్లోపల్లె గ్రామం నందు పర్యటిస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు భారతాల శ్రీధర్ యాదవ్ కుమారుని పురుడు కార్యక్రమానికి హాజరై చిన్నారిని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏబీఎన్ ఆంధ్రజ్యోతి పై చర్యలు తీసుకోవాలి







రైల్వే కోడూరు(ప్రజా సీమ) : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై కార్యకర్తలపై ఏబీఎన్ ఛానల్ లో ప్రసారమైన వార్తలపై కోడూరు పోలీస్ స్టేషన్ అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కి కోడూరు వైసిపి అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు, గుంతకల్లురైల్వే డివిజన్ నెంబర్ నెంబర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి పిర్యాదు అందించారు. ఈ కార్యక్రమంలో రత్నమ్మ జడ్పిటిసి. శివయ్య మాజీ సర్పంచి మండల నాగేంద్ర ఏపీ టూరిజం మా.జీ డైరెక్టర్. ఆంజనేయులు ఎంపిటిసి పుష్పలత ఎంపిటిసి .బి నాగరాజు యనమల రత్నయ్య. ఎర్ర తోట మహేష్ బాబు. బండారు మల్లికార్జున. సుంకేసుల రఫీ. ఎస్ కరిముల్లా మాజీ వార్డు .సభ్యులు ప్రతాప్ రెడ్డి లు పాల్గొన్నారు.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక


# 24,25 తేదీల్లో మదనపల్లెలో ఉచిత సంతాన సాఫల్య శిబిరము

**- ప్రముఖ డాక్టర్లు ప్రశాంత్,శ్రీదేవి,సంహిత ఆధ్వర్యంలో పరీక్షలు**

**- పిల్లలు లేని దంపతులకు ఇది సదావకాశమని వెల్లడి**



మదనపల్లె (ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లా,మదనపల్లె పరిసర ప్రాంతాలలో పిల్లలు లేని దంపతులకు ఈనెల 24,25న ఉచిత సంతాన సాఫల్య శిబిరము నిర్వహిస్తున్నట్లు డాక్టర్ శ్రీదేవి తెలిపారు. బుధవారం మదనపల్లి పట్టణం సొసైటీ కాలనీలోని,శ్రీ మారుతి హెల్త్ హోమ్ వద్ద డాక్టర్ శ్రీదేవి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ప్రతినెల పిల్లలు లేని స్త్రీలకు ఐయూఐ,ఐవిఎఫ్,ఐసిఎస్ఐ,ఐఎంఎస్ఐ వంటి పద్ధతిలో ద్వారా వీర్య కణాలు,అండాలను నిలువ చేసుకునే సదుపాయం ద్వారా చికిత్సలు అందించి సంతానం కలిగేలా ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు.అండాల సంఖ్య తక్కువగా ఉన్న వారికి చికిత్స,గర్భసంచిలో,అండాశయంలో కణితులు,ట్యూబ్స్ మూసుకుపోవుటకు చికిత్స,జెనెటిక్ స్క్రీనింగ్ చేస్తున్నట్లు తెలిపారు.ఇక పురుషులకు సంబంధించి ఆంద్రాలజీ,సెక్స్ సామర్థ్యం పెంపుదల,వీర్యకణాల సంఖ్య లేకుండా ఉండు వారికి చికిత్స,40ఎక్స్ మైక్రోస్కోప్ ద్వారా వృషణాల బయాప్సి,వేరికొసెల్ సర్జరీ,కారియోటైపింగ్ వంటి మెరుగైన చికిత్సలు అందించి సంతానం కలిగేలా చేయనున్నట్లు తెలిపారు.ప్రత్యేక వైద్య నిపుణుల ఉచిత ఓపి,కన్సల్టేషన్,ఉచిత స్కానింగ్,ఉచిత వీర్య పరీక్షలు,అన్ని రకముల ఐవీఎఫ్ ప్యాకేజీలపై ప్రత్యేక డిస్కౌంట్,ఫెర్టిలిటీ కౌన్సిలింగ్ (సంతాన సమస్యలకు)వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు.ఈ ఉచిత సంతాన సాఫల్య శిబిరమును చెన్నైలోని ఫెర్టిలిటీ రీసెర్చ్ సెంటర్ డాక్టర్ ప్రశాంత్,డాక్టర్ సంహిత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు డాక్టర్ శ్రీదేవి పేర్కొన్నారు.శ్రీ మారుతి హెల్త్ హోమ్ (శ్రీదేవి హాస్పిటల్) వద్ద ఈ ఉచిత సంతాన సాఫల్య శిబిరము నిర్వహిస్తున్నట్లు ఆమె తెలియజేశారు.కావున ఈ సదావకాశాన్ని పిల్లలు లేని దంపతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఘనంగా పిఎన్ శానిటరి హోల్ సేల్,రిటైల్ షాప్ ప్రారంభం

**- హాజరైన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి**





మదనపల్లె (ప్రజా సీమ) : రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు,పి.ఎన్ టైల్స్,నవీన్ లాడ్జి,ఫ్లైఇన్ లాడ్జి బెంగుళూరు యజమాని వై.నాగేశ్వర్ రెడ్డి సారధ్యంలో బుధవారం పట్టణంలోని కదిరి రోడ్డు,టిప్పు సుల్తాన్ మసీద్ కాంప్లెక్స్ పిఎన్ శానిటరి హోల్ సేల్ అండ్ రిటైల్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ డాక్టర్ తిప్పారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి సంక్షేమ సంఘం అభివృద్ధికి నాగేశ్వర్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారన్నారు.పిఎన్ టైల్స్ ద్వారా నియోజకవర్గం ప్రజలకు సుపరిచుతులన్నారు.వ్యాపార రంగంలో ఆయన అద్వితీయమైన ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుడిబండ రవి కుమార్ రెడ్డి,సెక్రటరీ డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి,ఉపాధ్యక్షులు వి.సాంబశివారెడ్డి,ట్రెజరర్ గిరిధర్ రెడ్డి,జాయింట్ సెక్రెటరీ కే.సుధాకర్ రెడ్డి,న్యాయ సలహాదారులు శేషారెడ్డి,కో-ఆర్డినేటర్ యన్.సాంబశివా రెడ్డి,కమిటీ మెంబర్స్ అయినా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మరియు రామసముద్రం పరిశీలకులు తట్టి శ్రీనివాసులు రెడ్డి,సుబ్బారెడ్డి,మల్లెల సుబ్రహ్మణ్యంరెడ్డి,మాధవ రెడ్డి,రామలింగారెడ్డి,శేషాద్రి రెడ్డి,సీడ్స్ రామకృష్ణారెడ్డి,వేణుగోపాల్ రెడ్డి,శరత్ రెడ్డి,జిల్లా సోషల్ మీడియా సెక్రటరీ ఆవుల సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ నిధుల దుర్వినియోగంపై చర్యలు తప్పవు



రాజంపేట(ప్రజా సీమ) సీఎం రిలీఫ్ ఫండ్ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు, అత్యవసర పరిస్థితుల్లో సహాయం అందించేందుకు ఏర్పాటు చేసిన పవిత్రమైన నిధి. ఈ నిధులను దుర్వినియోగం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్యగా పరిగణించాలి. సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను దుర్వినియోగం చేసిన ఏ ఒక్కరినీ ఉపేక్షించేది లేదు. అలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు.అలాగే, ఈ నిధుల విషయంలో తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టించే వారిపైనా కఠిన చర్యలు తప్పవు. ప్రభుత్వ పథకాలపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీయాలనే ఉద్దేశంతో చేసే అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని, ప్రజలకు మనవి ఏమనగా, సీఎం రిలీఫ్ ఫండ్ వినియోగంపై ఎలాంటి సందేహాలు ఉన్నా, నిజమైన సమాచారం కోసం అధికారులను సంప్రదించాలి. ఎవరైనా దుర్వినియోగానికి పాల్పడినట్లు గమనించినట్లయితే, వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలి అని పేద మరియు బాధితులకు అందాల్సిన సహాయం సక్రమంగా చేరేలా పారదర్శకతతో చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నాం. చమర్తి జగన్ మోహన్ రాజు తెలిపారు.

# ఎన్ఆర్ఐ కేకే రెడ్డి సాయంతో విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమం





రాజంపేట(ప్రజా సీమ) :రాజంపేట మండలం పాటూరు ఎస్టి కాలనీ నందు మరియు రోళ్ళమడుగు పంచాయతీ గొల్లపల్లి నందు బుధవారం శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వార్ల విగ్రహ కార్యక్రమంలో పాల్గొన్న రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఆయనతో పాటు హాజరైన విగ్రహ దాతలు పెద్దకారంపల్లి మన్నూరు కేకే రెడ్డి(యు ఎస్ ఏ ) సోదరుడు మన్నూరు సుబ్బారెడ్డి మరియు శ్రీమతి మన్నూరు రామలక్ష్మమ్మ మన్నూరు నారాయణరెడ్డి ఫౌండేషన్ సభ్యులు దొండపాటి సుబోధ్, ఆంజనేయులు. ప్రతిష్ఠాపన అనంతరం ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి మాట్లాడతూ ప్రతీ గ్రామంలో ముఖ్యంగా హరిజన గిరిజన కాలనీలల్లో ఆధ్యాత్మిక చింతన పెంపొందించడం ద్వారా గ్రామస్తులు శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వార్ల ఆశిష్యులతో శాంతి సౌఖ్యలతో ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లుతారని, ఇటువంటి మహత్కార్యలకు సహకరిస్తూ నూతన ఆలయాలకు విగ్రహాల ప్రధానంతో పాటు శ్రీ సీతా రామ కళ్యాణకార్యక్రమాలకు పలు గ్రామాలకు ఉభయాదాతలుగా నిల్చి అత్యంత వైభవోపేతంగా శ్రీ సీతా రామ కళ్యాణ వసంతోత్సవాలు జరిపించిన దాత అమెరికాలో ఉంటున్న పెద్దకరంపల్లె వాసి మన్నూరు కే కే రెడ్డి కి వారి ట్రస్టు సభ్యులకు ఆ సీతా రాముల కటాక్షం ఎల్లవేళలా ఉండాలని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థిస్తున్నామన్నారు రాజంపేట మండలం లోని కొల్లవారిపల్లి హరిజనవాడ, మన్నూరు హరిజనవాడ, కొండారెడ్డి ఎస్ టి కాలనీ, పెద్దకారంపల్లి కొత్త మరియు పాత అరుంధతివాడ వాళ్లు,ములక్కాయలపల్లి హరిజనవాడ, బహిర్రాజుపల్లె హరిజనవాడ, అవసానిపల్లి హరిజనవాడ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లిలో అందుబాటులోకి జిల్లా క్రైమ్ పోలీస్ స్టేషన్

**- లాంఛనంగా ప్రారంభించిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి**





మదనపల్లె (ప్రజా సీమ) : జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతోపాటు,పెండింగ్‌లో ఉన్న క్లిష్టమైన నేర పరిశోధనలను త్వరితగతిన కొలిక్కి తెచ్చేందుకు మదనపల్లిలోని బీటీ కళాశాల ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా 'క్రైమ్ పోలీస్ స్టేషన్'ను బుధవారం జిల్లా ఎస్పీధీరజ్ కునుబిల్లి ఘనంగా ప్రారంభించారు.శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం ఎస్పీ రిబ్బన్ కత్తిరించి స్టేషన్‌లోకి ప్రవేశించారు.అనంతరం స్టేషన్ ఆవరణలో పర్యావరణ పరిరక్షణను కాంక్షిస్తూ ఆయన మొక్కను నాటి నీరు పోశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న చోరీలు,కఠినమైన ఆస్తిపాస్తి నేరాలు (ప్రాపర్టీ అఫెన్సెస్) మరియు దీర్ఘకాలంగా పరిష్కారం కాని కేసులను వేగవంతంగా ఛేదించడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక క్రైమ్ స్టేషన్‌ను తీర్చిదిద్దినట్లు తెలిపారు.ఎస్పీ క్రైమ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖరతో మాట్లాడుతూ నేరస్థులను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ,బాధితులకు త్వరితగతిన న్యాయం చేకూర్చేలా ఈ క్రైమ్ స్టేషన్ పనిచేయాలని,టెక్నాలజీని వాడుకుంటూ,క్షేత్రస్థాయిలో పక్కా ఆధారాలతో నేరాలను ఛేదించి,ప్రజల సొత్తును వారికి అప్పగించడంలో క్రైమ్ విభాగం కీలక పాత్ర పోషించాలి.అధికారులకు, సిబ్బందికి అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించాం,ఇకపై ఫలితాల్లో జిల్లా పోలీస్ యంత్రాంగం ముందంజలో ఉండాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రైమ్ ఇన్స్‌పెక్టర్ ఎం.చంద్రశేఖర్,వన్ టౌన్ ఇన్స్‌పెక్టర్ కె.రాజారెడ్డి,తాలూకా ఇన్స్‌పెక్టర్ కె.కళా వెంకటరమణ,డిసిఆర్బి ఇన్స్‌పెక్టర్ ఏ.ఆదినారాయణ రెడ్డి,రెడ్ శాండిల్ టాస్క్ ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ ఏ.మోహన్ కుమార్,క్రైమ్ ఎస్ఐలు నరసింహుడు,మోహన్ నాయక్,రమేష్,తాలూకా ఎస్ఐ రామకృష్ణారెడ్డి మరియు సిసిఎస్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వివాదాన్ని సృష్టించి రాద్ధాంతం చేస్తున్న వైసిపి

**- మండల టిడిపి అధ్యక్షులు భానుగోపాల్ రాజు**



వీరబల్లి (ప్రజా సీమ) :లేని వివాదాన్ని సృష్టించి వైసీపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని మండల టిడిపి అధ్యక్షులు ఎం భానుగోపాల్ రాజు విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం మండల మాజీ అధ్యక్షులు వై రెడ్డప్ప రెడ్డి, సీనియర్ నాయకులు నాగసుబ్బయ్య నాయుడు ,మాజీ సొసైటీ ప్రెసిడెంట్ కె రామ్ మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు తో కలిసి ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి రాజధానిగా ఒక్క వైసీపీ మినహా మనదేశంలోని అన్ని పార్టీల ఎంపీలు పార్లమెంటులో ఆమోదించి తీర్మానించగా, రాష్ట్రపతి గారు గెజిట్ విడుదల చేసి రాజముద్ర వేశారన్నారు. ఆంధ్రుల రాజధాని అమరావతి అభివృద్ధి కావడం ఇష్టం లేని వైసీపీ నేతలు తప్పుదోవ పట్టిస్తూ గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే వైసీపీ పార్టీ అధినేత మావిగన్ అని చెప్పడం, వెను వెంటనే సోషల్ మీడియా వేదికగా ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వెల్లు ఎత్తడం తో అనవసర రాద్దాంతం చేస్తూ ఒక మీడియా సంస్థపై దాడి చేయడంతో పాటు వైసీపీ నేతలు దూషణలు చేస్తూ బూతులే వారి ప్రపంచం గా మహిళలను కించపరుస్తూ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్టగా మారారని ఆరోపించారు. వైసీపీ పార్టీ వ్యవహార శైలితో రాష్ట్రంలో రాజకీయ విలువలు రోజురోజుకు దిగజారిపోతున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా వైసీపీ నేతల తీరు మారకపోతే రాబోవు ఎన్నికల్లో తిరిగి 2024 ఫలితాలు కూడా దక్కవని తెలియజేశారు.

# నీటి నాణ్యత విషయంలో రాజీపడేది లేదు

ఎన్‌టీఆర్ జిల్లా, ఏప్రిల్ 8 : వేసవి నేపథ్యంలో ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఆర్‌వో నీటి శుద్ధి ప్లాంట్లు, తాగునీటి సరఫరా వ్యవస్థల్లో విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించాలని, నిరంతర పర్యవేక్షణతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్, వీఎంసీ ప్రత్యేక అధికారి డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.కలెక్టర్ లక్ష్మీశ బుధవారం ముత్యాలంపాడు, సత్యనారాయణపురం ఆర్‌వో ప్లాంటును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ ప్లాంటుకు నీరు ఎక్కడి నుంచి వస్తుంది? అనుమతుల వివరాలు, ఉపయోగిస్తున్న సాంకేతిక పరికరాలు, పరిశుభ్రత ప్రమాణాలు, నాణ్యత పరీక్షల వ్యవస్థ తదితరాలను పరిశీలించారు.

# పోలీసుల సేవలు అమోఘం

## - ఆంధ్ర భద్రాద్రిపోలీసుల సేవలు అమోఘం



ఒంటిమిట్ట (,ప్రజా సీమ) : ఆంధ్ర భద్రాద్రి ఒంటిమిట్ట శ్రీ కోదండ రాముని బ్రహ్మోత్సవాలు వైభోపేతంగా జరిగాయి . బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనప్పటి నుంచి రోజుకు వేలాదిమంది భక్తులు సీతారాములను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. సీతారాముల కళ్యాణం కు రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు పాల్గొని కళ్యాణం తిలకించారు. తొమ్మిది రోజులు పాటు జరిగిన బ్రహ్మోత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పై అధికారుల ఆదేశాల మేరకు పోలీసులు చర్యలు తీసుకోవడంతో పోలీసులు సేవలపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు సేవలను గుర్తించి ఒంటిమిట్ట జనసేన నాయకులు నిత్యానంద రెడ్డి, కిరణ్ కుమార్ ఒంటిమిట్ట సీఐ నరసింహారాజును, ఎస్ఐ శ్రీనివాసులు లను శాలువా పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయడానికి ఎంతో కష్టపడిన టిటిడి అధికారులకు, పోలీసులకు పార్టీ తరపున అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో నరవకాటిపల్లి జనసేన నాయకుడు వర కుమార్ పాల్గొన్నారు. ఒంటిమిట్ట శ్రీ కోదండ రాముని బ్రహ్మోత్సవాలు వైభోపేతంగా జరిగాయి . బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనప్పటినుంచి రోజుకు వేలాదిమంది భక్తులు సీతారాములను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. సీతారాముల కళ్యాణం కు రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు పాల్గొని కళ్యాణం తిలకించారు. తొమ్మిది రోజులు పాటు జరిగిన బ్రహ్మోత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పై అధికారుల ఆదేశాల మేరకు పోలీసులు చర్యలు తీసుకోవడంతో పోలీసులు సేవలపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు సేవలను గుర్తించి ఒంటిమిట్ట జనసేన నాయకులు నిత్యానంద రెడ్డి, కిరణ్ కుమార్ ఒంటిమిట్ట సీఐ నరసింహారాజును, ఎస్ఐ శ్రీనివాసులు లను శాలువా పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయడానికి ఎంతో కష్టపడిన టిటిడి అధికారులకు, పోలీసులకు పార్టీ తరపున అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ గుండ్రాతి మహేశ్వరయ్య. షేక్ మూస. కొత్త మాధవరం. గజ్జల ఈశ్వర్ రెడ్డి, వీఆర్ఎం న్యూస్ సీనియర్ రిపోర్టర్. బాల మౌలాలి. ఒంటిమిట్ట సీనియర్ జర్నలిస్ట్ సూర్య రిపోర్టర్ రవిబాబు. జనసేన సీనియర్ నాయకులు కిరణ్ కుమార్ స్వామి, నిత్యానంద రెడ్డి. జనసేన నాయకుడు వర కుమార్ పాల్గొన్నారు.

# కోదండ రాముడికి ఉంజల ఏకాంత సేవ -- భక్తుల రద్దీ

పుల్లంపేట ప్రజాసీమ న్యూస్ : పుల్లంపేట మండలం బైపాస్ రోడ్ ప్రాంతం నందు వెలసిన శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో శ్రీరామనవమినీ పురస్కరించుకొని బుధవారం నాడు ఉంజల ఏకాంత సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం ప్రత్యేక అలంకరణలతో శోభాయమానంగా మారగా, పుల్లంపేట పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో హాజరై శ్రీ కోదండరామస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంలో సాగి, భక్తులు రామనామ స్మరణతో భక్తి పరవశంలో మునిగిపోయారు. నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.



# పదిమందికి మంచి చేయడంలో ఎప్పుడు ముందే ఉంటాం

## -టిడిపి నాయకులు

### - యువనేత నిరంజన్ ఏర్పాటు చేసిన రామన్న చలివేంద్రాన్ని ప్రారంభించిన టిడిపి నేతలు



(ప్రజా సీమ) ఏప్రిల్ 8 (గుడివాడ):మార్కెట్ యార్డ్ వద్ద టిడిపి యువ నాయకుడు,టిడ్కో కాలనీ ఇంచార్జ్ నిరంజన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రామన్న చలి వేంద్రాన్ని మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు వెనిగండ్ల నాని, లింగం ప్రసాద్ బుధవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా వాహనదారులకు నాయకులు మజ్జిగ పంపిణీ చేశారు.నిత్యం రద్దీగా ఉండే మార్కెట్ యార్డ్ సమీపంలో ఆటోనగర్ కార్మికులు, రాకపోకలు సాగించే వాహనదారులు, టిడ్కో కాలనీ ప్రజలకు ఉపయోగపడేలా మజ్జిగ కేంద్రం ఏర్పాటుచేసిన నిరంజన్ ను పార్టీ నాయకులు అభినందించారు. ప్రజలకు సేవ చేయడంలో టిడిపి శ్రేణులు ఎప్పుడు ముందే ఉంటారని పేర్కొన్నారు. ప్రస్తుత వేసవి సీజన్లో ప్రజలకు ఉపయోగపడేలా మరిన్ని చదివేంద్రాలు ఏర్పాటులో కూటమి శ్రేణులు భాగస్వాములు అవుతారని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కంచర్ల సుధాకర్, బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షుడు చిన్న, గానుగుల రాజా, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దుతాం

## –అధికారుల నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తప్పవు –రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర





(ప్రజా సీమ)మచిలీపట్నం: ఏప్రిల్ 08 : మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌ను రాష్ట్రంలోనే ఒక ఆదర్శ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.బుధవారం మధ్యాహ్నం నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నీటి సరఫరా, విద్యుత్, డ్రైనేజీ వ్యవస్థ, అమృత్ పథకం 2.0 తదితర అంశాలపై సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాం 2014-19 మధ్యకాలంలో నగరంలో ఎనిమిది రిజర్వాయర్లను నిర్మించామని, ప్రస్తుతం మొత్తం 14 రిజర్వాయర్లు ఉన్నాయని తెలిపారు. నగరంలో నీటి సరఫరా ఎక్కడా అంతరాయం కలగకుండా జోనల్ విధానంలో సరఫరా వ్యవస్థను అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అదనంగా మరో నాలుగు రిజర్వాయర్ల నిర్మాణంపై ఈఎన్సీతో చర్చించినట్లు పేర్కొన్నారు.అమృత్ పథకం కింద మచిలీపట్నం నగరానికి సుమారు రూ.65 కోట్ల నుంచి రూ.75 కోట్ల వరకు నిధులు మంజూరైనట్లు మంత్రి తెలిపారు. ఇందులో రూ.15 కోట్లు నీటి సరఫరా పైప్‌లైన్ల మార్పిడి పనులకు కేటాయించగా, మిగిలిన నిధులు మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నిర్మాణం సంబంధిత పనులకు వినియోగించనున్నట్లు వెల్లడించారు.నగరంలోని డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని మంత్రి పేర్కొన్నారు. డ్రైనేజీ పనుల కోసం రూ.13 కోట్లు మంజూరయ్యాయని, ఈ పనులకు సంబంధించిన టెండర్లు ఇప్పటికే పూర్తయ్యాయని చెప్పారు. నగరంలో 122 ప్రాంతాల్లో ఉన్న డ్రైనేజీ గ్యాప్‌లను సుమారు 8.7 కిలోమీటర్ల మేర పూడ్చి వేయడం ద్వారా మురుగునీటి సమస్యను గణనీయంగా తగ్గించనున్నట్లు తెలిపారు.నీటి సరఫరా, డ్రైనేజీ, పారిశుద్ధ్య పనులను మరింత సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు మున్సిపల్ కార్యాలయంలో 24 గంటల పాటు పనిచేసే సిసిటివి కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఈ వ్యవస్థ ద్వారా నగర సమస్యలపై వేగంగా స్పందించే అవకాశం ఉంటుందని తెలిపారు.

నగరంలోని మొత్తం 12,349 వీధి దీపాల పనితీరును సమీక్షించి, సమస్యాత్మక ప్రాంతాల్లో తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అదనంగా మరో 2,000 కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు.మచిలీపట్నం నగర అభివృద్ధి కోసం ప్రజలు ఆస్తి పన్నులు, అద్దెలు తదితర బకాయిలను సకాలంలో చెల్లించాలని మంత్రి కోరారు. ప్రస్తుతం సుమారు రూ.24 కోట్ల వరకు పన్నుల బకాయిలు ఉన్నాయని, అలాగే రూ.20 కోట్ల వరకు విద్యుత్ బిల్లుల భారం మున్సిపాలిటీపై ఉందని వివరించారు. నగరాభివృద్ధికి ప్రజల సహకారం అత్యంత అవసరమని చెప్పారు. మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌ను రాష్ట్రంలోనే ఒక మోడల్ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న 42వ ర్యాంకు నుండి మొదటి 10 ర్యాంకుల్లోకి తీసుకురావడానికి సమిష్టి కృషి అవసరమని పేర్కొన్నారు.ప్రజలకు సేవలందించడంలో అధికారులు, సిబ్బంది ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించినా కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించడం ప్రతి శాఖ బాధ్యతగా భావించి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.నగర కమిషనర్ బాపిరాజు, సహాయ కమిషనర్ గోపాలరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు పినిశెట్టి నాగ ఛాయాదేవి, దేవరపల్లి అనిత, మరకాని సమతా కీర్తి, దింటకుర్తి సుధాకర్, కూటమి నాయకులు లోగిశెట్టి వెంకటస్వామి, బచ్చుల అనిల్ కుమార్, గుమ్మడి విద్యాసాగర్, సుబ్రహ్మణ్యం, ఇలియాజ్ పాషా తదితర నాయకులు, డివిజన్ ఇన్చార్జులు, ఇంజినీరింగ్, విద్యుత్, నీటి సరఫరా, డ్రైనేజీ, పారిశుద్ధ్య విభాగాలకు చెందిన సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 105 కోట్లతో మూడు మాస్టర్ ప్లాన్ రోడ్లకు శంకుస్థాపన






(ప్రజా సీమ)ఏప్రిల్ 8(పెనమలూరు): పెనమలూరు నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరో ముందడుగు పడింది. రూ.105 కోట్ల వ్యయంతో మూడు మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధి పనులకు మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీలు వల్లభనేని బాలశౌరి, కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, గద్దె రామ్మోహన్ తదితరులు పాల్గొనట్లు ఎసి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రావెళ్ళ వరణ్ కుమార్ తెలిపారు. తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని కానూరు సనత్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన సీసీరోడ్డు, డ్రైనేజీ వ్యవస్థను నాయకులు ప్రారంభించారు. స్థానిక ప్రజల దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపినందుకు ప్రజలుసంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రినారాయణ మాట్లాడుతూ, రాష్ట్రంలోని మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తాగునీటి సరఫరా కోసం రూ.14 వేల కోట్లతో పనులు చేపట్టామని, డ్రైనేజీల నిర్మాణానికి మరో రూ.9 వేలకోట్లు కేటాయించామని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీకి అవసరమైననిధులు అందేలాచర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ, పెనమలూరు నియోజకవర్గంలో గతంలో ఉన్నసమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.సనత్‌నగర్ ప్రాంతంలో వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని,ఇప్పుడు ఆ సమస్య పూర్తిగా తొలగించామని తెలిపారు.తాడిగడప మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.52 కోట్లు కేటాయించగా, అదనంగా రూ.7 కోట్లతో రోడ్ల పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

# వాటర్ ట్యాంకర్ ను ప్రారంభించిన మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ, పెద్దిరెడ్డి రాము

(ప్రజా సీమ) :ఏప్రిల్ 8(మండవల్లి): ప్రముఖ వ్యాపారవేత్త మణికంఠ ట్రేడర్స్(ఏం..కే .టీ.) ప్రో వర్రే పాండురంగారావు(రంగా)తన సొంత ఖర్చులతో తన తండ్రి వర్రే సహదేవుడు,పెద్ద కుమారుడు అఖిల్ జ్ఞాపకార్థం వేసవికాలం దృశ్య మరియు ప్రజల అవసరాల వినియోగం కోసం నూతనంగా ఏర్పాటు చేసిన రెండు వాటర్ టెంకర్లను ఎం.పీ.పీ.లు ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం మంచి ట్యాంకర్ ను అందుబాటులోకి తీసుకు తీసుకువచ్చిన ప్రముఖ వ్యాపారవేత్త వర్రే రంగని దుశ్యాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో కోరారు.ముదినేపల్లి మండలానికి ఒక ట్యాంకర్ అలాగే మండవల్లి మండలానికి ఒక ట్యాంకర్ సరఫరా చేస్తున్నామని అన్నారు. రెండు మండలాల ప్రజలకు ఎక్కడైన నీటి సమస్య వున్నా శుభకార్యాలకు,నేరుగా 9701662059 లేదా.. 9440342440౦ కీ ఫోన్ చేస్తే ఉచితంగా నీటిని అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ విభాగం అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్, ఈడే వెంకటేశ్వరావు,రామిశెట్టి ప్రసాద్,కూనపరెడ్డి సత్యనారాయణ,మర్రివాడ సుధాకర్ రెడ్డి,చెబుయిన వీర్రాజు, గుమ్మడి వెంకటేశ్వరరావు, మెండ సురేష్ బాబు, గోకన్నా, గుడివాడ బాబీ, పల్ల కృష్ణ, శేషగిరి,చిట్టిబాబు, విజయ్ కుమార్,రంగిశెట్టి కొండా, సాక్షి సాయిబాబు, రాచురి కుమార్, దివి సతీష్,మండవల్లి ముదినేపల్లి,మండల వైస్సార్సీపీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్యం



## రాత్రిపూట ఈ లక్షణాలు కనబడితే..

## మీ కిడ్నీలు చాలా డేంజర్ లో ఉన్నట్లే!

ప్రస్తుతం మనదేశంలో చాలామంది కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. కిడ్నీ వ్యాధులతో మరణించే వాళ్ల సంఖ్య కూడా కొంతకాలంగా పెరుగుతుంది. ఓ రిపోర్ట్ ప్రకారం ప్రస్తుతం భారతదేశంలో 3 కోట్లమందికి పైనే దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధితో బాధపడుతున్నారు. మన శరీరంలో రోజంతా విశ్రాంతి లేకుండా పనిచేయగల అవయవాల్లో కిడ్నీలు కూడా మెయిన్. ముఖ్యమైన విధులను నిర్వర్తించే కిడ్నీలకు ఏదైనా సమస్య ఉంటే అది కొన్ని లక్షణాల గురించి మనకు తెలియజేస్తుంది. ఆ లక్షణాలు మనం ప్రతిరోజూ ఎదుర్కొనే సాధారణ ఆరోగ్య సమస్యల మాదిరిగానే ఉ ండటం వల్ల చాలా మంది ఈ లక్షణాలను లైట్ తీసుకుంటారు. కిడ్నీ సమస్యలను ముందుగానే గుర్తించి ట్రీట్మెంట్ చేయించడం వాటిని పూర్తిగా నయం చేయవచ్చు. తరచుగా మూత్రపిండాలలో సమస్య ఉ ంటే దాని లక్షణాలు రాత్రిపూట ఎక్కువగా కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. మీ కిడ్నీలు తీవ్రమైన ప్రమాదంలో ఉన్నాయని సూచించే కొన్ని హెచ్చరిక సంకేతాలను ఇక్కడ చూడండి.

రాత్రిపూట ఇలా కనబడితే కిడ్నీ వ్యాధి సంకేతమే వాపు మూత్రపిండాల పనితీరు తగ్గినప్పుడు శరీరంలో సోడియం పరిమాణం పెరుగుతుంది..ఫలితంగా పాదాలు, చీలమండలు వంటి ప్రాంతాలలో వాపు వస్తుంది. అంతేకాకుండా ఈ వాపు రాత్రిపూట ఎక్కువగా కనిపిస్తుంది. రాత్రిపూట రక్తపోటు ఒక ఆరోగ్యకరమైన వ్యక్తి రాత్రిపూట అధిక రక్తపోటును అనుభవిస్తే వారి మూత్రపిండాలు దెబ్బతిన్నాయని అర్థం. కాబట్టి మీరు అకస్మాత్తుగా రాత్రిపూట అసాధారణ రక్తపోటు స్థాయిలను ఎదుర్కొంటే వెంటనే హాస్పిటల్ కి వెళ్లి చూయించుకోవాలి.

కండరాల తిమ్మిరి శరీరంలో కాల్షియం తక్కువగా ఉండి భాస్వరం ఎక్కువగా ఉంట, రాత్రిపూట తీవ్రమైన కండరాల తిమ్మిరికి దారితీయవచ్చు. ఇటువంటి కండరాల తిమ్మిరి మూత్రపిండాల వ్యాధికి ఒక సాధారణ లక్షణం కావచ్చు. కాబట్టి ఈ సమస్యతో బాధపడేవారు వెంటనే డాక్టర్ ని సంప్రదించి వారి సూచనల మేరకు తగిన టెస్ట్ లు చేయించుకోవడం ఉత్తమం.

రాత్రిపూట తరచుగా మూత్ర విసర్జన చేయడం రాత్రిపూట తరచుగా మూత్రం పోయాల్సి వస్తుంటే చాలామంది దీనిని డయాబెటిస్ సంకేతంగా భావిస్తారు. కానీ ఇలా మూత్ర విసర్జన చేయడం మీ మూత్రపిండాలు సరిగ్గా పనిచేయడం లేదని సంకేతం కూడా అవొచ్చు. వాస్తవానికి రాత్రిపూట ఎక్కువ మూత్రం విసర్జించడం మూత్రపిండాల వ్యాధికి తొలి సంకేతం. నిద్ర పట్టకపోవడం మీకు దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి ఉంటే అది రాత్రిపూట నిద్రపోవడం కష్టతరం చేస్తుంది. మీకు కాళ్ళ తిమ్మిరి, దురద ఉంటుంది.దీని ఫలితంగా నిద్రలేమి వస్తుంది. చివరి దశ మూత్రపిండ వ్యాధి ఉన్న రోగులలో 80 శాతం వరకు నిద్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

స్లీప్ అప్నియా దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి ఉన్నవారిలో స్లీప్ అప్నియా ఎక్కువగా కనిపిస్తుంది. స్లీప్ అప్నియా అనేది నిద్రలో వాయుమార్గం పాక్షికంగా లేదా పూర్తిగా అడ్డుకోవడం పదే పదే సంభవించడం ద్వారా వర్గీకరించబడుతుంది. ఈ సందర్భంలో ఆక్సిజన్ స్థాయి తగ్గుతుంది.. ఫలితంగా నిద్ర ప్రభావితమవుతుంది. దురద ఎవరైనా రాత్రిళ్లు అధికంగా దురదను అనుభవిస్తే అది కూడా కిడ్నీ వ్యాధి సంకేతమే. ఎందుకంటే మూత్రపిండాల పనితీరు దెబ్బతింటే రక్తంలో విషపదార్థాలు పేరుకుపోయి అలాంటి దురదలు రావచ్చు. ఈ దురద రాత్రిపూట తీవ్రంగా ఉంటుంది, నిద్రను ప్రభావితం చేస్తుంది.

## ఈ బజ్జీలు తింటే, మిర్చి బజ్జీలను మర్చిపోతారు



చేపల్లో చాలా రకాల చేపలు ఉన్నాయి. కొన్ని రకాల చేపలతో పులుసు, మరికొన్ని రకాల చేపలతో ఫ్రై చేసుకొని తింటారు. మరికొన్ని చేపలతో బిర్యానీ కూడా చేసుకొని తింటారు. అయితే చేపల్లో ఓ ప్రత్యేక రకమైన చేపలు ఉన్నాయి. ఏవ్ బొమ్మిడాయిలు. ఇవి చూడడానికి పాముల మాదిరిగా ఉంటాయి. కానీ వీటి రుచి అద్భుతంగా ఉంటుంది. వీటితో ఎక్కువగా పులుసు చేసుకొని తింటారు. కానీ మీరెప్పుడైనా బొమ్మిడాయిల బజ్జీలు తిన్నారా? అబ్బాబ్బా దీని రుచి మాత్రం మీరు ఊహించని విధంగా ఉ ంటుంది. ఒక్క ముక్క కూడా వదలకుండా మొత్తం లాగించేస్తారు అంతే. అయితే ఈ బొమ్మిడాయిలతో బజ్జిలు ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఇక్కడ తెలుసుకుందాం.

బొమ్మిడాయిల బజ్జీలు తయారీకి కావాల్సిన పదార్థాలు
బొమ్మిడాయిలు – 5 కారం పసుపు ఉప్పు శెనగ పొడి జీలకర్ర నీరు నూనె కొత్తిమీర చాట్ మసాలా ఒక నిమ్మకాయ

బొమ్మిడాయిల బజ్జిలు తయారీ విధానం ముందుగా తీసుకున్న బొమ్మయిడాయిలను ఉప్పు వేసి శుభ్రంగా కడుక్కోవాలి. వాటి పొట్ట చీల్చి.. అందులోని చెడు పదార్థాలన్నిటినీ తీసుకొని మరోసారి ఉప్పు వేసుకొని కడుక్కొని పక్కన పెట్టుకోవాలి ఇప్పుడు బొమ్మిడాయిలను ఒక ప్లేట్లో తీసుకొని.. వాటిపై ఒక చెంచా కారం, అర చెంచా పసుపు, కొంచెం ఉప్పు, అర బద్ద నిమ్మకాయ రసం పిండుకొని బాగా కలుపుకొని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఇంకో ప్లేట్ తీసుకొని.. అందులో శెనగ పిండి వేసుకోవాలి. దానిపై కారం, జీలకర్ర, ఉప్పు, సోడా ఉప్పు వేసుకొని బాగా కలుపుకోవాలి. అందులోని కొద్దిగా నీరు కలుపుకొని మరీ లూజ్ కాకుండా, మరీ గట్టిగా కాకుండా పిండిని కలుపుకోవాలి.ఇప్పుడు ఒక కడాయి తీసుకొని అందులో బజ్జీలు ఫ్రై చేసుకోవడానికి కావాల్సిన నూనె పోసుకోవాలి. నూనె బాగా వేడయ్యాక.. శెనగ పిండిలో ముందుగా మ్యారినేట్ చేసి పెట్టుకున్న బొమ్మిడాయిలను ముంచి నూనెలో వేసుకోవాలి. అవి బాగా ఫ్రై అయ్యాక తీసుకోవాలి. అలా అన్ని బొమ్మిడాయిలను బజ్జీలుగా వేసుకొని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు వాటిపై సన్నగా తురుముకున్న కొత్తిమీరతో పాటు కొంచెం చాట్ మసాలా కూడా వేసుకొని ఓసారి కలుపుకొని, మిగిలిన అరబద్ద నిమ్మరసం పిండుకొని తినేయడమే. రుచి మాత్రం వేరే లెవెల్లో ఉంటుంది. మీరూ ఓసారి ట్రై చేయండి.

## సమ్మర్ స్పెషల్..ఇంట్లోనే రోజ్ మిల్క్



ప్రస్తుతం ఉదయం నుంచే భానుడి భగభగలు మొదలవుతున్నాయి. సమ్మర్ లో చాలామంది ఎండ వేడి నుంచి తట్టుకునేందుకు చల్లగా ఏదైనా కూల్ డ్రింక్ ని తాగుతుంటారు. అయితే రోజ్ మిల్క్..సమ్మర్ లో తాగడానికి బెస్ట్ డ్రింక్. మిట్టమధ్యాహ్నం ఓ పక్క ఎర్రటి ఎండ..మరోపక్క చల్లటి రోజ్ మిల్క్ తాగుతుంటే ఈ జీవితానికి ఇంతకుమించి ఏం కావాలి అనిపిస్తుంది. చాలామంది సమ్మర్ లో షాపుల దగ్గరకు వెళ్లి రోజ్ మిల్క్ కొనుక్కోని తాగుతుంటారు. అయితే దీనిని ఇంట్లోనే చాలా ఈజీగా 5 నిమిషాల్లోనే తయారు చేసుకోవచ్చు. రోజ్ మిల్క్ తయారీకి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.

రోజ్ మిల్క్ తయారీకి కావాల్సిన పదార్థాలు –పాలు –సబ్జా గింజలు –రోజ్ వాటర్ –రోజ్ సిరప్ –ఐస్ క్యూబ్స్ –గులాబీ రేకులు –చక్కెర

రోజ్ మిల్క్ తయారీ విధానం –ముందుగా అరలీటరు చిక్కటి పాలను కాచి చల్లార్చి ఫ్రిడ్జ్ లో పెట్టండి. –తర్వాత రెండు టేబుల్ స్పూన్ల సబ్జా గింజలు నానబెట్టండి. –కొద్దిసేపటి తర్వాత ఓ పెద్ద గ్లాస్ లేదా బెంబులో ఫిడ్జ్ లో పెట్టిన పాలను పోసి ఇందులో 1 టీస్పూన్ రోజ్ వాటర్, 2 టేబుల్ స్పూన్ల చక్కెర, పావు కప్పు రోజ్ సిరప్, నాలుగైదు ఐస్ క్యూబ్ లు,నాలుగైదు గులాబీ రేకులు, నానబెట్టిన సబ్జా గింజలు వేసి మూతపెట్టి 3 నిమిషాలు బాగా షేక్ చేయండి. –తర్వాత మూత తీస్తే క్రీమీగా రోజ్ మిల్క్ రెడీ. దీన్ని తాగితే అబ్బా ఏముంది అని తీరాల్సిందే.

## ఉదయాన్నే ఈ టిఫిన్ తింటే, లక్ష రూపాయల బ్రేక్‌ఫాస్ట్ కూడా దేనికీ పనికిరాదు



అన్నం వండుకునేటప్పుడు గంజి వస్తుందన్న విషయం మనందరికీ తెలిసిందే. అయితే ఇప్పుడు కాలం మారిపోవడం వలన చాలా మంది కుక్కర్లోనే అన్నం వండేస్తుండడంతో గంజి ఎలా ఉంటుందో కూడా తెలియని పరిస్థితి ఉంది. తెలిసిన వ్యక్తులు గంజిని పారేస్తున్నారు. కానీ అందులో ఎన్నో రకాల పోషక విలువలు దాగి ఉన్నాయి. ఆ గంజితో ఉ దయాన్నే అన్నం తింటే లక్ష రూపాయల బ్రేక్ ఫాస్ట్ కూడా ఇవ్వని ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇంతకీ దానిని ఎలా చేసుకోవాలనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. గంజితో అన్నం తయారీకి కావాల్సిన పదార్థాలు రెండు కప్పుల గంజి అన్నం రుచికి సరిపడా ఉప్పు ఒక ఉల్లిపాయ రెండు లేదా మూడు పచ్చిమిర్చితయారీ విధానం ఈ గంజి అన్నం తయారు చేయడం అనేది అత్యంత సులభమైన వంటకం. కేవలం చిప్స్ ప్యాకెట్ వలిచినంత సులభంగా దీనిని తయారు చేసుకోవచ్చు. ఇందుకోసం.. ముందుగా అన్నంను వండుకోవాలి. గిన్నెలో లేదా కుక్కర్లో కొంచెం ఎక్కువ నీరు పోసుకొని వండుకోవాలి. అన్నం ఉడికిన తరువాత అందులోని నీరు గంజిగా మారుతుంది. ఆ గంజిని ఓ గిన్నెలోకి వంపుకోవాలి. దానిని పక్కన పెట్టుకొని కాసేపు అన్నాన్ని చల్లారనివ్వాలి. ఇప్పుడు ఆ గంజిలో మీకు కావాల్సినంత అన్నం వేసుకోవాలి. అయితే గంజి ఎక్కువగా, అన్నం కొంచెం తక్కువగా ఉన్నట్లు చూసుకోవాలి. అందులోనే రుచికి సరిపడా ఉప్పు కూడా వేసుకొని కలుపుకోవాలి. పచ్చి ఉల్లిపాయలను ముక్కలుగా కట్ చేసుకొని అందులో వేసుకోవాలి. అలాగే రెండు లేదా మూడు మిరపకాయలను సైతం కట్ చేసుకొని అందులో వేసుకొని ఓసారి కలుపుకుంటే అంతే.. గంజి అన్నం సిద్ధమైనట్లే. ఇది ఆరోగ్యానికి చాలా మంచిది.

# సినిమా న్యూస్



## టాలీవుడ్ హీరోల పెళ్లిళ్లు.. ట్రెండ్ మారుతుందా?



టాలీవుడ్ లో ఒకప్పుడు పెళ్లి వేడుకలు అంటే సినీ పరిశ్రమ మొత్తం ఒకేచోట చేరినట్టే ఉండేది. హీరోలు, హీరోయిన్లు, దర్శకులు, నిర్మాతలు.. ఎవ్వరినీ మినహాయించకుండా అందరికీ ఆహ్వానం అందేది. ఆ వేడుకలు ఒక రకంగా ఇండస్ట్రీకి చెందిన ఫ్యామిలీ ఈవెంట్స్‌గా మారి పోయేవి. కానీ కాలం మారుతున్న కొద్దీ ఆ ట్రెండ్ కూడా క్రమంగా మారుతోంది. ఇటీవలి కాలంలో యంగ్ హీరోలు తమ పెళ్లిళ్ల విషయంలో చాలా పరిమిత వర్గానికే ఇన్విటేషన్స్ ఇస్తున్నారని చర్చ జరుగుతోంది. ముఖ్యంగా గత ఆరు నెలల్లో పెళ్లి చేసుకున్న లేదా నిశ్చితార్థం చేసుకున్న పలువురు హీరోలు తమ వివాహ వేడుకలను చాలా ప్రైవేట్ గా నిర్వహించడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. వీరు పెళ్లికి మాత్రం అత్యంత సన్నిహిత కుటుంబ సభ్యులు, కొద్దిమంది స్నేహితులకే ఆహ్వానం ఇచ్చారని తెలుస్తోంది. అయితే అదే సమయంలో రిసెప్షన్ కార్యక్రమాలకు మాత్రం పెద్ద ఎత్తున సినీ ప్రముఖులను ఆహ్వానించడం గమనార్హం. అంటే పెళ్లి వేడుకను వ్యక్తిగతంగా, కుటుంబానికి మాత్రమే పరిమితం చేసి, తర్వాత జరిగే విందు కార్యక్రమాన్ని ఇండస్ట్రీతో పంచుకోవాలని ప్రస్తుతం జెనరేషన్ హీరోలు భావిస్తున్నట్టుగా కనిపిస్తోంది. ఆ విషయంలో ఇప్పుడు సోషల్ మీడియాలో మిక్స్ రెస్పాన్సులు వస్తున్నాయి. కొందరు ఆ విధానాన్ని సమర్థిస్తున్నారు. పెళ్లి అనేది పూర్తిగా వ్యక్తిగత విషయం కాబట్టి దాన్ని సింపుల్ గా, క్లోజ్డ్ సర్కిల్ లో నిర్వహించడం సరైన నిర్ణయమేనని అంటున్నారు. ముఖ్యంగా సెలబ్రిటీలకు సంబంధించిన వేడుకలు ఎక్కువగా ప్రచారం, హంగామా, భద్రతా సమస్యలతో కూడుకుని ఉంటాయి. అందుకే ప్రైవసీ కోసం ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం సహజమేనని వారి అభిప్రాయం. మరోవైపు మరికొందరు మాత్రం దీనిపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. టాలీవుడ్ ఒక కుటుంబంలా భావించే సంప్రదాయం క్రమంగా తగ్గిపోతోందని, కొత్త తరం హీరోలు మరింత క్యాల్కులేటెడ్ గా మారుతున్నారని విమర్శిస్తున్నారు. ఇండస్ట్రీలో ఎదగడానికి సహకరించిన పలువురు ప్రముఖులను పెళ్లి వంటి ముఖ్యమైన వేడుకలకు ఆహ్వానించకపోవడం సరైన పద్ధతి కాదని వారు అంటున్నారు. ఇంకా కొందరి అభిప్రాయం ప్రకారం, సోషల్ మీడియా ప్రభావం కూడా మార్పుకు ఒక కారణం. పెళ్లి వేడుకలు లైవ్ అప్డేట్స్, ఫోటోలు, వీడియోలతో వెంటనే వైరల్ అవుతున్న నేపథ్యంలో.. పర్సనల్ ప్రైవసీ కాపాడుకోవడానికి సెలబ్రిటీలు ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారని భావిస్తున్నారు. మొత్తం మీద చూస్తే, టాలీవుడ్ లో పెళ్లి వేడుకల ట్రెండ్ క్రమంగా మారుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఒకప్పుడు పెద్ద ఎత్తున జరిగే వేడుకల నుంచి ఇప్పుడు క్లోజ్డ్, ప్రైవేట్ సెలబ్రేషన్స్ వైపు హీరోలు మొగ్గు చూపుతున్నారు. అయితే ఆ మార్పు ఎంతవరకు కొనసాగుతుంది? భవిష్యత్తులో మళ్లీ పాత సంప్రదాయాలు వస్తాయా? లేదా అన్నది చూడాల్సి ఉంది.

## పవన్ లవ్ సీక్రెట్ బయటపెట్టిన అన్నా లెజినోవా.. ఫ్యాన్స్‌కు సర్‌ప్రైజ్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ వ్యక్తిగత విషయాలన్నా, ఆయన కుటుంబం అన్నా అభిమానులకు ఎప్పుడూ ఆసక్తే. తాజాగా పవన్ సతీమణి అన్నా లెజినోవా సోషల్ మీడియాలోకి ఎంట్రీ ఇచ్చి ఫ్యాన్స్‌కు అదిరిపోయే సర్ప్రైజ్ ఇచ్చారు. ఇన్ స్టాగ్రామ్ చిట్ చాట్‌లో భాగంగా తన ప్రేమ ప్రయాణం గురించి ఒక ఆసక్తికరమైన నిజాన్ని బయటపెట్టారు. పవన్ కళ్యాణ్ గారే తనకు మొదట ప్రపోజ్ చేశారని చెప్పి అందరినీ ఖుషీ చేశారు. రష్యన్ యువతి అయినా మన సంప్రదాయాలను గౌరవిస్తూ ఆమె పంచుకున్న విశేషాలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఆ విశేషాలు చూద్దాం.. మెగా కోడలిగా, పవన్ కళ్యాణ్ భార్యగా అన్నా లెజినోవా అందరికీ సుపరిచితమే. అయితే ఆమె ఇప్పటి వరకు మీడియాకు, సోషల్ మీడియాకు చాలా దూరంగా ఉండేవారు.తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఖాతా తెరిచిన ఆమె, అనతి కాలం లోనే లక్షలాది మంది ఫాలోవర్లను సంపాదించుకున్నారు. తాజాగా తన ఫాలోవర్లతో 'ఆస్క్ మీ ఎనీథింగ్' సెషన్ నిర్వహించారు. ఇందులో అభిమానులు అడిగిన అనేక వ్యక్తిగత మరియు ఆసక్తికరమైన ప్రశ్నలకు ఆమెచాలాఓపికగా,సరళమైన తెలుగు పదాలనుఉపయోగిస్తూ సమాధానాలు ఇచ్చారు. ఈచిట్ చాట్‌లో ఒక అభిమాని "వదినా, మీ ఇద్దరిలో ముందుగా ఎవరు ప్రపోజ్ చేశారు?" అని అడిగిన ప్రశ్నకు అన్నా ఇచ్చిన సమాధానం నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. "మీ అన్నయ్యే ముందుగా ప్రపోజ్ చేశారు" అని ఆమె క్లారిటీ ఇచ్చారు. అంటే పవర్ స్టార్ పవన్ కళ్యాణే ఆమెపై తనకున్న ప్రేమను మొదట వ్యక్తపరిచారన్నమాట. వీరిద్దరి పరిచయం 2011లో వచ్చిన 'తీన్మార్' సినిమా సెట్స్‌లో మొదలైంది.ఆసినిమాలో ఆమెఒకచిన్న పాత్రలో కనిపించినా, ఆ పరిచయం స్నేహంగా మారి, పవన్ ప్రపోజల్‌తో పెళ్లి పీటల వరకు వెళ్ళింది. అన్నా లెజినోవా తన గురించి మరికొన్ని ఆసక్తికర విషయాలు కూడా పంచుకున్నారు. తనకు మొత్తం ఆరు భాషలు తెలుసని, అయితే ఇంగ్లీష్ లో మాట్లాడటం తనకు చాలా సౌకర్యంగా ఉంటుందని చెప్పారు. మన తెలుగు భాష అంటే తనకు ఎంతో ఇష్టమని, ప్రతిరోజూ కొత్త తెలుగు పదాలను నేర్చుకుంటున్నానని వెల్లడించారు.రష్యాలోపుట్టి పెరిగినా,కొణిదెల కుటుంబంలో కోడలిగా అడుగుపెట్టిన తర్వాత భారతీయ సంస్కృతిని, ఇక్కడి ఆచారాలనుఆమె ఎంతగానో గౌరవిస్తున్నారు. పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో బిజీగా ఉన్నా, ఆమె ఇంటి బాధ్యతలను, పిల్లల పెంపకాన్ని చక్కగా చూసుకుంటున్నారు.

## వైసీపీ ఆందోళనలపై పూనమ్ ట్వీట్లు వైరల్.. నెటిజన్లు ఫుల్ ఫైర్!



నటి పూనమ్ కౌర్ మరోసారి తన సోషల్ మీడియా పోస్టులతో వార్తల్లో నిలిచారు. గత కొంత కాలంగా వివాదాస్పద వ్యాఖ్యలతో తరచూ చర్చకు వస్తున్న ఆమె.. ఈసారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనుచరులకు మద్దతుగా చేసిన ట్వీట్లు వైరల్ గా మారాయి. ముఖ్యంగా మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఒక న్యూస్ ఛానల్ పై తీవ్రంగా స్పందిస్తూ పూనమ్ కౌర్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. ఇటీవల ఒక ప్రముఖ న్యూస్ ఛానల్ లో, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను విమర్శించే క్రమంలో మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యాఖ్యలు వైసీపీ నాయకుల భార్యలను అవమానించే విధంగా ఉన్నాయని పార్టీ శ్రేణులు తీవ్రంగా ఖండించాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆ పార్టీ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. హైదరాబాద్ లోని ఆ ఛానల్ కార్యాలయం వద్ద కూడా నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ పరిణామాలపై స్పందించిన పూనమ్ కౌర్, మహిళలను కించపరుస్తూ మాట్లాడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 'మహిళల గౌరవాన్ని దెబ్బతీసేలా, వారి బంధాలు అవమానించేలా మాట్లాడే వారికి గుణపాఠం చెప్పడం తప్పనిసరి' అని ఆమె ట్వీట్‌లో పేర్కొన్నారు. అలాగే ప్రస్తుత కాలంలో కొన్ని న్యూస్ ఛానల్స్ బ్లాక్ మెయిలింగ్ బాక్సుల్లా మారిపోయాయని విమర్శించారు. ఇదే సందర్భంలో మరో ట్వీట్ చేసిన పూనమ్.. గతంలో తనపై జరిగిన సంఘటనలను గుర్తు చేసుకున్నారు. 'నాపై కూడా ఇలాంటి దాడులు జరిగినప్పుడు నా జీవితం పూర్తిగా తలకిందులైంది. నేను నిశ్శబ్దంగా నా విధంగా పోరాడినా ఎవరూ క్షమాపణ చెప్పలేదు, పశ్చాత్తాపం వ్యక్తం చేయలేదు' అంటూ తన అనుభవాన్ని పంచుకున్నారు. ఈ వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగత బాధను ప్రతిబింబించాయని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. అయితే, పూనమ్ కౌర్ ట్వీట్లపై కొందరు నెటిజన్లు విమర్శలు కూడా గుప్పించారు. ఒక నెటిజన్ స్పందిస్తూ.. 'ఇంకెంతకాలం ఇదే విషయాన్ని కొనసాగిస్తారు? సింపతీ కోసం కొత్త మార్గాలు ప్రయత్నించండి' అంటూ వ్యాఖ్యానించాడు. దీంతో పూనమ్ కౌర్ తీవ్రంగా స్పందించారు. ఆ నెటిజన్ కు సమాధానంగా ఆమె చేసిన వ్యాఖ్యలు మరింత చర్చకు దారితీశాయి. 'మీ కుటుంబంలోని మహిళలు సురక్షితంగా, గౌరవంగా జీవించాలని నేను కోరుకుంటున్నాను. రాజకీయాల వల్ల నష్టపోయిన నా పరిస్థితి వారికి ఎప్పటికీ రాకూడదు.

## రాశీ ఖన్నా స్టన్నింగ్ లుక్.. మరోసారి ఆకట్టుకున్న బ్యూటీ



టాలీవుడ్ 'ఊహలు గుసగుసలాడే' భామ రాశీ ఖన్నా తన అందచందాలతో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. సినిమాల్లో హిట్లు, ఫ్లాపులతో సంబంధం లేకుండా తన గ్లామర్‌తో కుర్రకారును కట్టిపడేస్తోంది. తాజాగా గ్రీన్ కలర్ మోడరన్ డ్రెస్సులో బ్యాక్ ఓపెన్ ఫోజులతో ఇంటర్నెట్‌కు సెగలు పుట్టించింది. అందం, అభినయం ఉన్నా అదృష్టం ఊరించని ఈ ఢిల్లీ బ్యూటీ, ప్రస్తుతం తన లేటెస్ట్ ఫొటోషూట్‌తో నెట్టింట వైరల్ అవుతోంది. రాశీ ఖన్నా స్టన్నింగ్ లుక్ చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ఆ విశేషాలు చూద్దాం.. రాశీ ఖన్నా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి దాదాపు పుష్కర కాలం అవుతోంది. 'ఊహలు గుసగుసలాడే' సినిమాతో హోమ్లీగా పరిచయమై, ఆ తర్వాత జిల్, సుప్రీం, తొలిప్రేమ వంటి సినిమాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అందానికి అందం, నటనకు నటన ఉన్నా ఎందుకో ఈ అమ్మడికి అదృష్టం మాత్రం కలిసి రావడం లేదని చెప్పాలి. ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోతో నటించినా, ఆమె కెరీర్ గ్రాఫ్ మాత్రం ఆశించిన స్థాయిలో పెరగలేదు. ఇక చాలా మంది నటీమణులలాగే రాశీ కూడా టాలెంట్ ఉండి కూడా సరైన బ్రేక్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇండస్ట్రీలో రాణించాలంటే మచ్చ వేసుకునే పుట్టాలి అంటారు, రాశీ ఖన్నా విషయంలో అది నిజమనిపిస్తోంది. సెకండ్ గ్రేడ్ హీరోలతో చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద పెద్దగా ప్రభావం చూపలేదు. గత ఏడాది సిద్ధూ జొన్నలగడ్డతో కలిసి నటించిన 'తెలుసు కదా' ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. ఇక ఈ ఏడాది ఉగాదికి విడుదలైన పవన్ కళ్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' కూడా యావరేజ్ టాక్ తెచ్చుకుంది.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma